WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, డిసెంబర్ 8, 2024 | సంపుటి - 21 | సంచిక 80 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

### పోచంపల్లిలో రోడ్డు ప్రమాదం

## ఐదుగురు యువకులు జలసమాధి

**భువనగిరి, నినాదం:**
చెరువులోకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. మృతులను వంశీగౌడ్, దినేశ్, హర్ష, బాలు, వినయ్‌గౌడ్‌గా గుర్తించారు. వారంతా 22 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్కులేనని వెల్లడిరచారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు ఉన్నారని తెలిపారు. 2లో..

### పాఠశాలల నుంచే డ్రగ్స్ వ్యతిరేక

## పోరాటం

- ఈగిల్ వ్యవస్థతో గంజాయి నిర్మూలన
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- టీచర్-పేరెంట్స్ మీటింగ్‌లో ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరిక



వివరాలు లోపలి పేజీలో

# తగ్గేదేలే..

## మళ్లీ ఆవుల అక్రమ రవాణా

- ఈ సారి చిన్న వాహనాలు
- రూటు కూడా మార్పు







**కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి - నినాదం)**

మూగజీవాల అక్రమ రవాణా మళ్ళీ మొదలయ్యింది. ఇటీవల ముగిసిన మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా తెలంగాణను కలిపే రహదారి పొడవునా ఎన్నికల సంఘం అనేక చెక్ పోస్టులు వేసింది. దీంతో సదరు అక్రమార్కులు వారి దందాకు వారే తాత్కాలిక బ్రేక్ వేసుకున్నారు.అవి కాస్తా ముగియటంతో రెండు రోజుల క్రితం యధావిదిగా షురూ చేసినట్లు సమాచారం. ఐతే ఈ సారి రవాణాలో ట్విస్ట్ ఏమిటంటే .. పెద్ద వాహనాలు పక్కన పెట్టి చిన్న చిన్న బొలెరో వాహనాలతో రవాణా యధావిధి గా నడుస్తున్నది. మహారాష్ట్ర నుండి వాంకిడి సిర్పూర్ కాగజ్ నగర్ మీదుగా నడుస్తున్న ఈ అక్రమ రవాణా కొన్ని సందర్భాల్లో వాంకిడి మీదుగా కాకుండా కొండపై నుండి వాంకిడి సరిహద్దు దాటి పల్లెల నుండి నేషనల్ హైవేకు తరలిస్తున్నట్లు సమాచారం. ఒక్కో బొలెరో వాహనంలో 10 నుండి 15 జంతువులను కుక్కి రవాణా కొనసాగిస్తున్నట్లు తెలిసింది.అక్రమార్కులు ఎన్ని కేసులైనా, ఎన్నిసార్లు పట్టుబడినా సరికొత్త వాహనాలను ఉపయోగిస్తూ కొత్త కొత్త ప్లాన్లతో అక్రమ రవాణా కొనసాగిస్తునే ఉన్నారు. అధికారులకు అవగాహన లేని వాహనాలతో అక్రమ రవాణా కొనసాగిస్తున్న ఈ కేటుగాళ్లు .., రోజుకు సుమారు 20. నుండి 30 వాహనాల్లో ఆసిఫాబాద్ జిల్లా నుండి హైదరాబాద్ నిజామాబాద్, సాటాపూర్ కు జీవాలను తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### అవలీలగా ఆదిలాబాద్ మీదుగా...

**ఇదిలా ఉండగా..,**
పెద్ద వాహనాలు, లారీలు, కంటైనర్ లకు కొత్త రూటు ఎంచుకున్నట్లు తెలిసింది. మహారాష్ట్ర బార్డర్ కు ఆనుకొని ఉన్న ఆదిలాబాద్, నాగపూర్ హైదరాబాద్ హైవే నుండి రోజుకు సుమారు రాత్రికి రాత్రే 40 నుంచి 50 లారీలు కంటైనర్లు ఆదిలాబాద్ హైవే నుండి హైదరాబాద్ కు తరలి వెళ్తున్నాయి. ఆదిలాబాద్ హైవే లోనూ రోజూ రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 10 గంటల వరకు తరలి వెళ్తున్న ఈ మూగజీవాల వాహనాల్లో ఒక్కొక్క వాహనంలో సుమారు 70 నుండి 100 ఆవులను కుక్కి వెళ్తున్నట్టు సమాచారం.

**ఆర్టీఓ చెక్ పోస్టులపై ఆరోపణనలు..**
తెలంగాణ మహారాష్ట్ర బోర్డర్ లో గల ఆర్టీఓ చెక్ పోస్టులకు ఒక్కో బండికి సుమారు పది వేల నుండి పదిహేను వేల రూపాయలు మామూలు చెల్లిస్తున్నట్టు సమాచారం. ఆయా చెక్ పోస్టులు దాటుకుని సదరు వాహనాలు అదే దారిలో విశ్వహిందు,భజరంగ్ దళ్,అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడటమే పై ఆరోపణలకు ఊత మిస్తోంది. కాగా ఆదిలాబాద్ నుండి వెళ్తున్న వాహనాలను స్థానిక పోలీసులు తనిఖీలు చేసి, చర్యలు చేపడితే అక్కడి అక్రమ రవాణా సైతం అరికట్టవచ్చని విశ్లేషకులు చెప్తున్నారు.

### తెలంగాణ తల్లి విగ్రహ

## ఏర్పాటుపై వివాదం

- రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ట ఆపాలి
- ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్
- హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్
- ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషన్
- విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి
- హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!

తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు.

**హైదరాబాద్, డిసెంబర్7 (నినాదం):** 2లో..

నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, చయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది.



## మీ పోరాటానికి అండగా ఉంటాం

- ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి
- బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
- లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం
- అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు

**హైదరాబాద్,డిసెంబర్7(నినాదం):**

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో



భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. తరువాయి2లో



### తెలంగాణ

# సిగలో మరో మణిహారం

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ జాతికి అంకితం

- మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రం దిశగా అడుగులు
- 2025 మార్చినాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి
- 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తికి సన్నద్ధం
- జాతికి అంకితంచేసిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు.

**హైదరాబాద్, డిసెంబర్7(నినాదం):**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనం కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తరువాయి2లో

## 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- కెసిఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం
- కిషన్‌రెడ్డినీ కలిసి ఉత్సవాలకు రావల్సిందిగా ఆహ్వానం



**హైదరాబాద్,డిసెంబర్7(నినాదం):**
తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈనెల 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం అందజేశారు. 2

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

### ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, నినాదం:** 2

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాల నేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.



## అంబేడ్కర్ వర్శిటీ వీసీగా ఘంటా చక్రపాణి

- గవర్నర్ ఆమోదంతో ఉత్తర్వులు జారీ
- మూడేళ్లపాటు కొనసాగనున్న ఘంటా
- సిఎంను కలిసిన ఘంటా చక్రపాణి

**హైదరాబాద్, (నినాదం):**
డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా సీనియర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియమితులయ్యారు. ప్రభుత్వ సిఫారసుతో ఆయన నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు.



2

### ఇకపై అత్యంత చౌకగా

## ఇంటర్నెట్ సేవలు

2

### టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్

### సన్నాహాలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, నినాదం:** ఇకపై తెలంగాణలో అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది.



## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ – ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండిరచే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## ఇకపై అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు

ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ అందివ్వనుంది ప్రభుత్వం. ఇందులో పలు తెలుగు ఓటీటీలు కూడా అందుబాటులో ఉంటాయి. మొదటి దశలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 2096 కి పైగా గ్రామపంచాయతీలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితోపాటు 30 వేలకు పైగా ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీ ఫైబర్ సంస్థ ప్రతినిధి వెల్లడిరచారు. తొలి దశలో తెలంగాణలోని పలు జిల్లాలలో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి మీదగా టీ ఫైబర్ ట్రైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఈ తరహా పథకానికి శ్రీకారం చుట్టారు. సాధారణ స్పీడ్ తో పాటు హై స్పీడ్ సేవలను సైతం గ్రామీణ స్థాయి ప్రజలకి ప్రభుత్వం అందించనుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం టి ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు అత్యంత తక్కువ ధరకు ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తొలి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలోని పలు గ్రామాలకు ఈ ట్రయల్ సేవలను అందించనున్నారు%ా%ఈ నెల 8 న సీఎం రేవంత్ రెడ్డి ఈ సేవల్ని ప్రారంభించనున్నారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు అధికారులు మ్యాప్ రెడీ చేశారు.



## పోచంపల్లిలో రోడ్డు ప్రమాదం

మణికంఠ అనే యువకుడు క్షేమంగా ఉన్నాడని పేర్కొన్నారు. వారంతా హైదరాబాద్ హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీకి చెందినవారని తెలిపారు. ఎల్బీనగర్ నుంచి పోచంపల్లి వెళ్తుండగా జలాల్‌పూర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద అదుపుతప్పిన కారు చెరువులోకి దూసుకెళ్లిందన్నారు. మృతదేహాలను భువనగిరి దవాఖానకు తరలించారు. వంశి డ్రైవింగ్ చేస్తున్నాడని, ఉదయం 4.30 గంటలకు ప్రమాదం జరిగిందని మణికంఠ వెల్లడిరచారు. ప్రమాద సమయంలో కారు వేగంగా ఉందని, కారు రెండు పల్టీలు కొట్టి చెరువులో పడిరదన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రిక ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమానికి తప్పకుండా రావాలంటూ పిలిచారు. ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథిగృహంలో కిషన్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.





# తెలంగాణ సిగలో మరో మణిహారం

**మొదటిపేజీ తరువాయి**

యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగాయి. ఒకవైపు పనులు ఊపందుకుంటున్న సమయంలోనే ప్లాంట్ నిర్మాణంలో ప్రభుత్వం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఈ ప్లాంట్ లో 50 శాతం దేశీయ బొగ్గును, 50 శాతం విదేశీ బొగ్గును వినియోగించాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వినియోగించనుందని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీGు%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. మరోవైపు కరోనా మహమ్మారితో 10వేల మంది కార్మికులు స్వరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో రెండేళ్ల పాటు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిరది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఎన్జీటీ క్లియరెన్స్‌ను తీసుకోవడంతోపాటు, ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి 22 కిలోమీటర్ల పైపు లైన్ తో చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బొగ్గు రవాణా కోసం సమీపంలో జాన్‌పహాడ్ రైల్వే క్రాసింగ్ నుంచి ప్లాంట్ వరకు రూ.100 కోట్ల వ్యయంతో 8కి.మీ రైల్వేలైన్ నిర్మించారు. ప్రతిరోజు ప్లాంట్‌కు అవసరమయ్యే 50 వేల టన్నుల బొగ్గును రామగుండం నుంచి యాదాద్రి పవర్ ప్లాంట్ కు తరలిస్తున్నారు. దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో అతిపెద్దదైన యాదాద్రి పవర్ ప్లాంట్.. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో కాంతులు విరజిమ్మనుంది. ప్లాంట్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సందర్శించి అధికారులతో ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షిస్తున్నారు. దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్?కు అనుసంధానం చేసేందుకు మార్గం సుగమమైంది. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నెలాఖరులోగా మూడు యూనిట్లలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన పురోగతి సాధిస్తున్నారు. అందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయువును విడుదల చేస్తూ ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేశారు. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి కావడంతో విద్యుత్ కాంతులు పంచేందుకు పవర్ ప్లాంట్ సిద్ధమైంది. ప్లాంటుకు అనుసంధానంగా రైల్వేలైన్లు పూర్తికావడంతో ప్లాంట్ ద్వారా తెలంగాణకు 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) రూ.928.52 కోట్ల అంచనాతో ఈ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిపను నిర్మించనుంది. మొత్తం 3,52,771.02 చ.మీ.ల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్ నిర్మాణం జరగనుండగా, 2,21,903.67 చ.మీ.ల విస్తీర్ణంలో నివాస గృహ సముదాయాలతో టౌన్ షిప్ ను నిర్మించనున్నారు. పవర్ ప్లాంట్ పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే 2025 మార్చి నాటికి వేల సంఖ్యలో ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర కార్మికులు ఇక్కడ రాత్రింబవళ్లు పనిచేయనున్నారు. వీరంతా తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉండాల్సి రావడంతో టౌన్‌షిపను జెన్‌కో నిర్మిస్తోంది.

**11 అంతస్తుల బహుళ అంతస్తుల**

సముదాయాల్లో ఈ క్వార్టర్లు ఉండనున్నాయి. మరోవైపు కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపం కానుంది. వివిధ రాష్ట్రాలు, సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగియనున్న నేపథ్యంలో ఆ లోటును భర్తీ చేసేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఆశాదీపం కానున్నది. రాష్ట్ర విద్యుత్తు అవసరాల కోసం ఇతర రాష్ట్రాల పవర్ ప్లాంట్లతో చేసుకున్న కీలక ఒప్పందాల గడువు రెండు, మూడేండ్లలోనే ముగియనుంది. 2024- 25లో 2,284 మెగావాట్లు, 2025 - 26లో 2,400 మెగావాట్ల విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగుస్తాయి. వీటితో పాటు మరో 2,899 మెగావాట్ల సోలార్ విద్యుత్తు వినియోగ ఒప్పందాలు సైతం ముగియనున్నాయి. రామగుండం యూనిట్ -7కు చెందిన 87.76 మెగావాట్ల ఒప్పందం 2026 -27లో ముగియనుంది. 2028-29లో 583.9 మెగావాట్ల సింహాద్రి ఒకటో దశ ఒప్పందం ముగియనుండగా, అదే ఏడాదిలో వెయ్యి మెగావాట్ల ఛత్తీస్‌గఢ్ ఒప్పందం గడు వు సైతం 2028-29లో ముగియనుంది. ఈ నేపథ్యంలో యాదాద్రి పవర్ ప్లాంట్ రాష్ట్రాన్ని విద్యుత్తు కష్టాల నుంచి బయట పడేయనుంది. ప్లాంట్‌లోని 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రెండవ యూనిట్ ను సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ గ్రిడ్ కు అనుసంధానం చేసి ప్లాంటును జాతికి అంకితం చేశారు. ఈ నెలాఖరు నాటికి మూడు యూనిట్ల ద్వారా 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మిగతా రెండు యూనిట్లను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి రాష్ట్రానికి వెలుగులు విరజిమ్మేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ఉన్నారు.

## పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా

### తెలంగాణను అగ్రభాగానా నిలుపుతా

### ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ ఆసక్తికర పోస్ట్

**హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయాక,కాంగ్రెస్ గెలవడం.. ఆపై రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించడం ఏడాది పూర్తి చేసుకుంది. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14వ తేదీ నుంచి మొదలు సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9వ తేదీ వరకు.. ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరుపుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'పోరాటాలను, ఉద్యమాలను, త్యాగాలను.. ఆత్మబలిదానాలను, ఆకాంక్షలను, ఆశయాలను... అన్నింటినీ కలిపి వీలునామాగా రాసి... డిసెంబర్ 7, 2023 నాడు.. తెలంగాణ నా చేతుల్లో పెట్టింది. తెలంగాణ వారసత్వాన్ని సగర్వంగా... సమున్నతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను అప్పగించింది. ఆక్షణం నుంచి... జన సేవకుడిగా... ప్రజా సంక్షేమ శ్రామికుడిగా... మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో... సకల జనహితమే పరమావధిగా... జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా... సహచరుల సహకారంతో... జనహితుల ప్రోత్సాహంతో... విమర్శలను సహిస్తూ... విద్వేషాలను ఎదురిస్తూ... స్వేచ్ఛకు రెక్కలు తొడిగి... ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి... అవనిపై అగ్ర భాగాన ? తెలంగాణను నిలిపేందుకు... గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ...నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ... నిరంతరం జ్వలించే.. ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా... విరామం ఎరుగక... విశ్రాంతి కోరక...ముందుకు సాగిపోతున్నాను. ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి... సమస్త ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

## స్వల్పకాలంలోనే మూడుసార్లు భూకంపం

**న్యూఢిల్లీ, నినాదం:**

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడిరచింది. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

## అంబేడ్కర్ వర్సిటీ వీసీగా ఘంటా చక్రపాణి

**మొదటిపేజీ తరువాయి**



దీంతో కరీంనగర్ జిల్లా వాసికి అరుదైన గౌరవం దక్కినట్లయింది. సీనియర్ ఆచార్యులైన ఆయనకు సమున్నత పదవిలో బాధ్యతలు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉమ్మడి జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివాదరహితుడిగా పేరొందిన చక్రపాణి గత ప్రభుత్వ హయాంలోనూ టీఎస్పీఎస్సీ చైర్మన్ గా తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించడంతో దూరవిద్యకు సేవనందించే అవకాశం లభించినట్లైంది. చక్రపాణి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014 నుంచి 2020 వరకు తొలి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) చైర్మన్ గా పని చేశారు. కరీంనగర్ సమీపంలోని ఎల్ఎండీ నిర్మాణంలో మునిగిన యాస్వాడ గ్రామంలో ఘంటా జన్మించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్టలో స్థిరపడ్డారు. యాస్వాడ, ఎలగందల్, రామగుండం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యనభ్యసించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లారు. ఓయూలో ఎంఏ, పీహెచ్ఏ సోషియాలజీ, ఎంసీజే చేశారు.1985లో జీవగడ్డ దినపత్రికలో పాత్రికేయుడిగా ప్రవేశించి, ఆ తర్వాత పలు పత్రికల్లో రిపోర్టర్ గా, సబ్ ఎడిటర్ గా పని చేశారు. 1990లో టీచింగ్ వైపు మళ్లారు. కాకతీయ యూనివర్సిటీలో సోషియాలజీ ప్రొఫెసర్ గా చేరారు. 1994లో అంబేడ్కర్ యూనివర్సిటీలో సోషియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరి, 2009లో ప్రొఫెసర్గా పదోన్నతి పొందారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారు. పలు సామాజిక అం శాలపై అధ్యయనాలు, రచనలు, విశ్లేషణలతో తెలంగాణ సమాజానికి సుపరిచితులుగా మారారు. 2004లో డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నక్సల్స్ తో జరిపిన శాంతి చర్చల సందర్భంగా పీస్ ఇనిషియేటివ్ కమిటీ వ్యవస్థాపకుల్లో ఘంటా ఒకరు. కాల్పుల విరమణ కమిటీకి ఆయన కన్వీనర్ గా పని చేశారు. వీసీగా చక్రపాణి నియామకంపై ఉమ్మడి జిల్లావాసులు హర్షం వ్యక్తం. చేస్తున్నారు. ఘంటా చక్రపాణి కే కాకుండా గతంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులకు కీలక పదవులు లభించాయి. వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన డా.సి.నారాయణ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీగా పని చేశారు. ఇదే మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. రాంరెడ్డి దూరవిద్య పితామహుడుగా పేరు ఉంది. ఈయన ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి తొలి వీసీగా వ్యవహరించారు. అలాగే హన్మాజీపేటకు చెందిన సంకశాల మల్లేశం కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం వీసీగా ఇటీవలి వరకు కొనసాగారు. కోనరావుపేట మండలం నాగారానికి చెందిన ఆర్థికవేత్త సీహెచ్. హనుమంతరావుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కులపతిగా బాధ్యతలు నిర్వ ర్తించారు.

# మీ పోరాటానికి అండగా ఉంటాం

**మొదటిపేజీ తరువాయి**



కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూసేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరఫున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరఫున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరఫున, న్యాయ పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులపై ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. వారి వాహనాలపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మరికొందర్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. రైతులు ధర్నాలు, ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఫార్మాసిటీ నోటిఫికేషన్ రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుందని, ఫార్మా సిటీ కాదని మరో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.



## 30 ఏళ్లలో 4 లక్షల
# రైతు ఆత్మహత్యలు

సంపాదకీయం

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్‌`హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది.

వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్‌`హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్‌ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.మ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్దత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి.

## సమాజంలో మితిమిరుతున్న
# సినిమా పిచ్చి



అవును వాస్తవమే నేడు ఉన్న యువతను చూస్తే అలానే అనిపిస్తుంది, రోజు రోజుకి యువత సినిమా మరియు వాటి మోజులోనే ఎక్కువగా అలవాటు అవుతున్నారు, ప్రాంతం అనే తేడా లేకుండా విచ్చలవిడిగా సినిమా పిచ్చోడి లా తయారు అవ్వడం మనం చూడొచ్చు, సొంత పైసలు సైతం పెట్టీ బ్యానర్లు పెట్టడం, సంఘాలు పెట్టుకోవడం సర్వ సాధారణం అయిపోయింది, ఏదో కొంపలు మునిగిపోయి నట్టు మొదటి రోజే సినిమా చూడాలని ఆరాటం ప్రజల్లో మనం చూడొచ్చు, గత మూడు నాల్గు రోజుల క్రితం విడుదల అయిన పుష్ప 2 మూవీ తొక్కిసలాట లో ఒక రేవతి అనే మహిళా చనిపోయింది, కొడుకు హీరో అభిమాని అవ్వడం వల్ల మొదటి రోజు సినిమా చూడాలని మారాం చేస్తే దాచుకున్న పైసలు సైతం అధిక ధరలు పెట్టీ మరి కొని వెళ్ళింది, హీరో అక్కడకి రావటంతో ఒక్కసారిగా వెళ్లిన జనం లో అదే తొక్కిసలాట లో రేవతి మరణించింది, ఇప్పుడు ఆ కుటుంబం రోడ్ మీదకి వచ్చింది, మరి అంతలా ఏముంది! హీరో అనే భ్రమంలోనే పిల్లల్ని పెంచడం, పెద్ద ఎత్తున హైప్ ఇచ్చుకోవడం సినిమా వాళ్ళకే మామూలే అయిపోయింది, దానికి ఎవరు బాధ్యులు వహించాలి? సినిమా వాళ్ల? సమాజమా? లేక టాకీస్ వాళ్ళ? హీరోనా? ఇవన్నీ ఎందుకు ఆలోచన చేయట్లేదు? సినిమా ఒక వ్యాపారం: నేడు ఉన్న సమాజం కానీ యువత కానీ ఆలోచన చేయాల్సిన పెద్ద విషయం సినిమా ఒక వ్యాపారం అది కేవలం డబ్బులు కోసం మాత్రమే చేయడం జరుగుతుంది, వినోదం కోసం ముందుగా కొంత ట్రైలర్ విడుదల చేసి ప్రజల్లో బాగా ఎక్కించేసి కొద్ది రోజులు పాటలు విడుదల చేసి అందరినీ ఆకట్టుకుంటారు, నేడు ఉన్న సినిమాలు అన్నీ కమర్షియల్ విధానం లోనే ఉన్నాయి ఒక్క సినిమా కూడా సమాజం కోసం ఉపయోగ పడేవి లేవు! పుష్ప మూవీ చూద్దాం అది ఏమైనా నేడు ఉన్న సమాజానికి ఉపయోగ పడేదా! ప్రజలు సైతం ఆలోచన చేయాలి! రోజు రోజుకీ మనం ఎక్కడికి పోతున్నాం అని! కొన్ని వందల కోట్లు హీరో తీసుకొని నటించడం జరుగుతుంది, ఇక్కడ ఎవరు నష్ట పోతున్నారు, మొదటి రోజే షో చూడాలని ఎంతో డబ్బులు పెట్టీ మరో వెళ్తున్న నేటి సమాజం ఆలోచన చేయరా! వినోదం మంచిదే అది మరో ఎక్కువ కాకూడదు! సినిమా వాళ్లు అంటే అధిక లభలూ గడించడం కోసం ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారు, పేద మధ్య తరగతి కుటుంబాలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది, అందులో నేడు ఉన్న యువత కూడా మీకోసం కష్ట పడండి, మీ కుటుంబం కోసం కష్ట పడండి! మీ హీరో వచ్చి మిమ్మల్ని బ్యానర్ కట్టమని చెప్పలేదు! నేడు అన్యాయంగా ఒక మహిళ చనిపోయింది, ఆ కుటుంబం రోడ్ మిద పడ్డది, దానికి యావత్ సమాజం సిగ్గు పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది,కాబట్టి..

సినిమా నీ సినిమాలనే చూడండి.

సమాజ సేవ తక్కువే? : మనం చూడవచ్చు సినిమా వాళ్ళకి సమాజ సేవ చాలా తక్కువ ఉంటుంది, కొన్ని వందల కోట్ల అస్తిపరులు ఉంటారు, మనం గమనిస్తే కరోనా వచ్చిన ప్పుడు ఎంత మంది సహాయం చేశారు మీరు గమనించండి, నేడు ఉన్న హీరోలు వాళ్లు చేసే సహాయానికి చాలా సిగ్గు అనిపిస్తుంది, మనం చూడొచ్చు నార్త్ నటుడు సోను సూద్ అనే నటుడు కొన్ని వందల మందికి హెల్ప్ చేసిన రియల్ హీరో అనిపించుకున్నాడు, ఎంతో మందికి అనాథలకు ఆశ్రయం ఇచ్చాడు, వలస కార్మికులకు బస్ సౌకర్యం కల్పించాడు, పేద రైతులకు ట్రాక్టరు లు ఇప్పించాడు, అది సేవ అంటే అనిపించుకున్న వ్యక్తి సోను సూద్ అది జీర్ణించుకోలేక ఎక్కడ రాజకీయంగా ఎదుగుతాడో అని కొంత మంది సోను సూద్ పై తప్పుడు ఆరోపణలు చేయడం జరిగింది, ఇంత డబ్బు ఎక్కడిది అని ఆరా తీయడం చేశారు? మరి మన తెలుగు హీరోలు ఏం చేశారు? అర కోరగా ఇచ్చి ఇయ్యనట్టు ఏదో పేపర్ కోసం ప్రకటన ఇచ్చుకోవడం జరిగింది? కాబట్టి ప్రతి ఒక్కరూ నేడు ఉన్న సమాజం యువత ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సినిమా కోసం అధిక పిచ్చి లేకుండా కుటుంబం కోసం పాటు పడే విధంగా ఉండాలి, యువతకు నిజమైన హీరోలు మీ అమ్మ నాన్న నే అని గుర్తు పెట్టు కోవాల్సిన అవసరం ఉంది, రెండు గంటలు ఏదో నటన చేస్తే హీరో అయిపోడు, కాబట్టి యువత ఇలాంటి మార్గం లో వెళ్లొద్దని కోరుకుందాం! జై హింద్

- కిరణ్ ఫిషర్
సామాజిక రచయితల సంఘం

# తెలంగాణ పల్లెల్లో ఇంటర్నెట్ విప్లవం

**పల్లెలే దేశాభివృద్ధి సూచికలు.**

ఒక దేశం పురోగతిని గ్రామీణ ప్రాంతల్లో ప్రజల జీవన పరిస్థితులు నిర్వచిస్తాయి. తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రం రాష్ట్రం అనేక రకాలుగా ప్రగతి సాధించింది అనేది నిజం. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌళిక సదుపాయాల కల్పన రంగాలలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి సర్కార్ దీనిని ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ విప్లవాన్ని తీసుకురాబోతోంది. ప్రతి ఇల్లు ఇక ఇంటర్నెట్ సౌకర్యాన్ని పొందనుంది.రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రంలోని లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించనుంది. ఇది వైకనెక్షన్ లాంటిది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు టెలిఫోన్, పలు తెలుగు ఓటీటీలను గ్రామీణ ప్రజలు చూడటానికి వీలుపడుతుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం దీనిని ప్రారంభిస్తారు. తరువాత మిగిలిన గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో భారత్ నెట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రూ.2,500 కోట్లు కేటాయించింది. ఈ పథకం




కింద గ్రామాల్లో ప్రతి ఇంటికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించేందుకు ఫైబర్ నెట్ కనెక్షన్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను టీ ఫైబర్ సంస్థ తీసుకుంది. ప్రతి ఇంటికి రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చు. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచి సీఎం నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి బైర్‌నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీసుస్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయి. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానంతో పాటు డిజిటల్ సేవలు అందించడమే టీబైర్ లక్ష్యం. టీ ఫైబర్ నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్(టీ`ఎన్‌వోసీ) నుంచి ఈ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నాం. 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు వీలుగా పనులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు తొలి దశలో 30 వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు చేశాం. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్(పీవోసీ)లో భాగంగా తొలిదశలో మద్దూరు, సంగుపేట్, అడవి శ్రీరామ్‌పూర్ గ్రామాల్లో టీ బైర్ ట్రయల్ సేవలను ఈనెల 8న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. నిజానికి, ఈ స్కీంకు సంబంధించి గత సెప్టెంబర్ నుంచే రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది.

# కడప ఉక్కు పరిశ్రమతో పాలకుల చెలగాటం

**కడప ఉక్కు పరిశ్రమ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కాలంగా చెలగాటమాడుతున్నాయి. పరిశ్రమ వస్తే ఉద్యోగాలు వస్తాయని, బతుకులు బాగు పడతాయని ఎదురు చూస్తున్నసీమ బిడ్డలఆశలు అడియాసలు అవుతున్నాయి. కడప స్టీల్‌ప ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని గత మంగళవారం లోక్‌సభలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి ప్రకటించారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ఉంటుందా, ఊడుతుందా అని ఆందోళనలో ఉన్న రాష్ట్ర ప్రజలకు కేంద్రం చేసిన మరో ద్రోహం ఇది.**

20 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో 20 లక్షల టన్నుల సామర్థ్యంతో, ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాయల సీమ యువతను ఇన్నాళ్ళుగా ఊరించిన పాలకుల నిజ స్వరూపం పార్లమెంట్ సాక్షిగా బయట పడిరది. గత పది సంవత్సరాలకు పైగా రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా మోసపూరితంగా వ్యవహరించారు. ప్రస్తుతం కేంద్రంలో తాము అధికారంలో వుండడానికి ఆంధ్ర ప్రజలు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇచ్చిన బలమే ఆధారమనే స్పృహలో కూడా కేంద్ర పాలకులు లేరు. ఇందుకు ప్రధాన కారణం మన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల వెన్నెముక లేని రాజకీయ వైఖరులే. వ్యక్తిగత, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర పాలక, ప్రతిపక్షాల నేతలు కేంద్రం ముందు సాష్టాంగ ప్రణామాలు చేస్తున్నంత కాలం ఆంధ్రకు బిజెపి చేస్తున్న ద్రోహపూరిత వైఖరిలో మార్పు రాదు. కరువుకు కేరాఫ్ అడ్రస్ అయిన సీమలో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి కడపలో బ్రహ్మణి ఉక్కు పరిశ్రమను నిర్మించాలని 2007 జూన్ 10న అంబవరం గ్రామ సమీపంలో శంకుస్థాపన చేశారు. రైతుల నుండి ఒక్క ఎకర భూ సేకరణ చేయకుండా అందుబాటులో వున్న 10 వేల ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పరిశ్రమను నిర్మిస్తున్నామని ప్రకటించారు. పరిశ్రమను నిర్మించే బ్రహ్మణి స్టీల్ కంపెనీకి ఎకరం 18 వేల చొప్పున 10 వేల ఎకరాల భూమి అప్పగించారు. పరిశ్రమ ఒక్క అడుగు ముందుకు పడకపోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పాలకులు, వారి అనుచరులు వేల కోట్లు దండుకున్నారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్ర విభజన వల్ల నష్టపోయే ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం`2014లో కడపలో ప్రభుత్వ రంగంలోనే భారీ ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని అప్పటి కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి అధికార బిజెపి దానిని బలపరచింది. రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన పదేళ్ళ తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు 2018లో ఎన్నికలకు సరిగ్గా ఐదు నెలల ముందు గండికోట రిజర్వాయర్ సమీపంలోని కంబాల దిన్నె గ్రామం వద్ద మరోసారి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ప్రభుత్వమే 4 వేల ఎకరాల్లో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తుందని ఆయన ప్రకటించారు. దాదాపు నాలుగున్నర సంవత్సరాలు కేంద్ర బిజెపికి మద్దతుదారుడిగానే కాకుండా, కేంద్ర ప్రభుత్వంలో టిడిపి భాగస్వామిగా వుంది. ఆ కాలంలో కడప ఉక్కు గురించి కేంద్రంతో మాట్లాడి సాధించకుండా వారి బంధం చెడిన తర్వాత అప్పటి తన పార్టీ రాజ్యసభ సభ్యుడు సి.ఎం. రమేష్‌తో 2018 జూన్ 20న కడపలో నిరాహారదీక్ష చేయించి, ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను నిర్మిస్తుందని హామీ ఇచ్చి ఆ దీక్షా నాటకానికి తెర దించారు. ఆ నేపథ్యంలోనే 2018 డిసెంబర్ 27న ఉక్కు పరిశ్రమకు రెండవసారి శంకుస్థాపన జరిగింది. తర్వాత జగన్ మోహన్ రెడ్డి 2019 డిసెంబర్ 23న మూడోసారి శంకుస్థాపన చేశారు. పరిశ్రమ నిర్మాణంలో ప్రభుత్వరతో పాటు ప్రైవేటు



భాగస్వామ్యానికి అవకాశం కల్పిస్తూ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్‌ఎఫ్‌పి) పద్ధతుల్లో గ్లోబల్ నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ పరిశ్రమకు ప్రతి సంవత్సరానికి రెండు టిఎంసీల నీరు, నాలుగు లైన్ల రోడ్లు, రైలు మార్గం ఏర్పాటు కోసం టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లకు పని దొరికింది. పాలకులకు కమిషన్లు అందాయి. పరిశ్రమ మాత్రం ఒక్క అడుగు ముందుకు పోలేదు. తిరిగి 2023 ఫిబ్రవరి 15న ఇదే ఉక్కు పరిశ్రమకు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాలుగు సార్లు శంకుస్థాపన చేసినా పని ఒక్క అంగుళం కూడా ముందుకు జరగని ఏకైక పరిశ్రమ బహుశా ఇదేనేమో! వెనుకబడిన ప్రాంతాల గురించి మొసలి కన్నీరు కారుస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో, పరిశ్రమ పేరుతో కాంట్రాక్టు పనుల్లో కమిషన్లలో కోట్లు కొల్లగొట్టడానికి, ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి శంకుస్థాపనలు చేస్తూ రాయలసీమ ప్రజలను పాలక పార్టీలు పదేపదే మోసం చేస్తున్నాయి.

**రాష్ట్ర విభజన చట్టంలో రూపొందించిన**

అంశాలపై ఆనాడు కేంద్రంలో ప్రతిపక్ష పార్టీగా బీజేపీ నానా రగడ చేసింది. ప్రత్యేక హోదాతో పాటు, కడప ఉక్కు పరిశ్రమ గురించి నాడు తెలుగుదేశం, పవన్, జగన్‌తో కలిసి తిరుపతి సభలో ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఆ తర్వాత మాటల గారడీకి తెరలేపింది. కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని సన్నాయి నొక్కులు నొక్కింది. సొంత గనులు లేకుండా ఉక్కు పరిశ్రమ నిర్మించలేమని మరో వాదన తెచ్చారు. 'సెయిల్' అధ్యయనం పేరుతో కడప ఉక్కు పరిశ్రమ నష్టదాయకమని చెప్పారు. ఈ వితండ వాదనలు చేస్తున్న కేంద్ర బిజెపి ని నాటి అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసిపి కనీసంగా కూడా ప్రశ్నించలేదు. పార్లమెంట్‌లో నిలదీసి ఉక్కు పరిశ్రమ సాధనకు ఉద్యమం చేయలేదు. కలిసిమెలసి వున్నకాలం పూర్తయిన తర్వాత తెలుగుదేశం నాయకులు కేంద్రాన్ని విమర్శించడం ప్రారంభించారు. కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తామని, రాయసీమలో రెండో రాజధాని, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు 20 వేల కోట్ల నిధులు అంటూ 16 డిమాండ్లతో కూడిన రాయలసీమ డిక్లరేషన్‌ను బిజెపి 2018 ఫిబ్రవరి 22న కర్నూలులో ప్రకటించింది. దీనికి ప్రతిగా 'ప్రజలను మభ్యపెట్టడంలో దిట్టలు మోడీ, అమిత్‌షాలని టిడిపి ఎంపీ గల్లా జయదేవ్ తీవ్రంగా విమర్శించారు. వెంటనే బిజెపి రాయలసీమ వాదన అందుకుంది. కేంద్ర బిజెపికి పార్లమెంట్‌లో అండగా నిలచింది. వినాశకర బిల్లులు, విధానాలన్నింటినీ బలపరచింది. రాష్ట్రంలో అమలుచేసేందుకు అతి ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ఇంతా చేసి కడపకు ఉక్కు పరిశ్రమను మాత్రం సాధించలేకపోయింది. టిడిపి, జనసేన పార్టీలు బిజెపి తో జతకట్టిన వెంటనే కడప ఉక్కు పరిశ్రమ వైసిపి కి గుర్తుకు వచ్చింది. కేంద్రం కడప ఉక్కును అడ్డుకుందని వైసిపి నాయకులు విమర్శించడం ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు కడప ఉక్కు గురించి హామీ ఇచ్చిన విషయం కడప జిల్లాలో రెండు ఎంఎల్‌ఏ సీట్లకు పోటీ చేసిన బిజెపికి తెలియదా? అప్పుడు ఉక్కు పరిశ్రమ సాధ్యంకాదని ఎందుకు చెప్పలేదు? రాష్ట్రం కోసం ఎవరినైనా ప్రశ్నిస్తా అని చెప్పిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కడప ఉక్కు లేదని కేంద్రమంత్రి పార్లమెంట్‌లో చెబుతుంటే ఎందుకు కేంద్రాన్ని ప్రశ్నించరు?



## వెంకీట్యాతండాలో ఘనంగా అయ్యప్పల ఇరుముడి

**కారేపల్లి డిసెంబర్ 7 నినాదం న్యూస్:**
కారేపల్లి మండలం వెంకిట్యాతండాలో శనివారం అయ్యప్ప మాలధారుల మహా ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు బానోతు బాలు నాయక్, సంక సాంబ ల ఆధ్వర్యంలో మండల దీక్షా 41 రోజుల పాటు నిత్య పూజలు చేసిన మాలదారులకు ఇరుముడి కట్టు వేడకను జరిపారు. అయ్యప్పమాలదారులు ఇరుముడితో శబరిమల్కె బయలుదేరారు. ఇరుముడి వేడుకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గిరిజన పాఠశాలను సందర్శించిన డీడీ



**కారేపల్లి డిసెంబర్ 07 నినాదం న్యూస్:**
కారేపల్లి మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాలలను డిప్యూటీ డైరక్టర్ విజయలక్ష్మి శనివారం సందర్శించారు. లావుడ్యాతండా గిరిజన ప్రాధమిక పాఠశాలకు సందర్శించిన డీడీ విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. పాఠ్యాంశాలను చదివించటం చతుర్విధ పక్రియలో విద్యార్థుల సామర్ధ్యాలను అడిగి తెలుసుకున్నారు. తరగతిలో వెనకబడి విద్యార్థులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో రుపొందించిన ఉద్దీపకము పుస్తకాలను, అంగ్లం, గణితంలో ప్రత్యేకమైన పుస్తకాలు విద్యార్థులకు పంపిణి పై ఆరా తీశారు. ఐటీడీఐ ద్వారా అందిస్తున్న ఈ పుస్తకాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని డీడీ తెలిపారు. డీడీ వెంట ఎస్సీఆర్పీ బాల, హెచ్ఎం కేలోత్ రాములు ఉన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : యుటిఎఫ్



**ఆళ్లపల్లి డిసెంబర్ 7 నినాదం న్యూస్**
ఈనెల 8వ తారీఖు ఆదివారం కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రామకృష్ణ ప్రధాన కార్యదర్శి బి సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా వైజ్ఞానిక సదస్సులో వక్తలచే ప్రసంగాలు ఉంటాయని ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై తీర్మానాలు జరుగుతాయని కావున ఉపాధ్యాయులు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అంగరంగవైభవంగా బ్రహ్మోత్సవాలు

**అల్వాల్, డిసెంబర్7 (నినాదం న్యూస్)**



శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా హెూమాలు నిర్వహించి ధ్వజారోహణ గావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహ అధికారి మఠం వీరేశం, వెంకట్ రెడ్డి, య జ్ఞాచార్యులు విజయ సారథి సారథ్యంలో ఈ క్రతు నిర్వహించారు. స్థానిక అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, సేవకులు వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ, సురేందర్ రెడ్డి, రామచంద్రరావు ఉన్నారు.

## ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

**- వెలమ సంఘం**

**అల్వాల్, నవంబర్ 7 (నినాదం న్యూస్)**
వెలమల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకుని, వెంటనే అరెస్టు చేయాలని అల్వాల్ వెలమ సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అల్వాల్‌లో ర్యాలి నిర్వహించిన వెలుమ సంఘం నాయకులు బతుకమ్మ పార్క్ నుండి అల్వాల్ పోలీస్టేషన్ వరకు భారీగా ర్యాలీగా వచ్చి సీఐ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఒక కులాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయడం పట్ల అతనిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ మనోభావాలను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకునేవరకు నిరసనలను తెలియజేస్తామని వెలుమలు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ సంఘం ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్ రావు, ఈసి మెంబర్ అల్లాడి రాజేందర్ రావు, సందీప్ రావు, సంజీవ్ రావు, అల్వాల్ వెలమ నాయకులు వికాస్ రావు, బాపురావు, పూర్ణచందర్ రావు, విష్ణు రావు, ఆనంద్ రావు, రాకేష్ రావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### అభివృద్ధి దిశగా పినపాక నియోజకవర్గం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు డిసెంబర్ 7(నినాదం న్యూస్) :**
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని, దీనికోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శనివారం సింగరేణి గెస్ట్ హౌస్‌లో మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది కాలం క్రితం అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్రంతో పాటు అన్ని నియోజకవర్గాల్లో ప్రజా సంక్షేమ పాలన అందించి ప్రజలు మెప్పు పొందడం జరిగిందని స్పష్టం చేశారు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కోట్ల రూపాయలు ఇచ్చిందని వీటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఏడాది కాలంలో పినపాక నియోజకవర్గంలో నిధులు నియామకము అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ముందుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో పంచాయతీరాజ్ శాఖ నుంచి 630 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీంతో నియోజకవర్గంలో ఏడు మండలాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో 52 కోట్ల 32 లక్షల రూపాయలు మంజూరు గా చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిధులతో ఏడు మండలాల్లో చెక్ డ్యాములు చెరువులు మరమత్తు చేయడం జరిగిందని అని పేర్కొన్నారు. అలాగే టి జి డబ్ల్యు ఐడిసి ద్వారా 57 కోట్ల 37 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అని పేర్కొన్నారు. అలాగే ఐటీడీఏ ద్వారా 39 కోట్ల 52 లక్షల రూపాయలతో అనేక మారుమూల ప్రాంతాల్లో సిసి రోడ్లు కాలువలు చెక్ డాములు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఎస్‌బిఎఫ్ 10 కోట్లు నిధులు మంజూరు చేయగా, వాటి ద్వారా అనేక సీసీ రోడ్లు గ్రావెల్ రోడ్లను నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 102 అంబులెన్స్ లను 18 లక్ష రూపాయలతో వెచ్చించి ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే భద్రాచలం ఐటిసి సంస్థ ద్వారా 13 కోట్లు రూపాయలను మంజూరు చేయించి అనేక మారు మూల ప్రాంతాల్లో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి శాఖ 9 కోట్ల 30 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్లు మరమతులకు వెచ్చించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే సింగరేణి సంస్థ ద్వారా అభివృద్ధి పనులకు రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేపించి సింగరేణి ప్రాంతాల్లో కాలువలు డ్రైనేజీలు సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే నిరుపేద ప్రజలకు ఆదుకునేందుకు సీఎంఆర్ సహాయ నిధి నుంచి 435 మందికి ఒక కోటి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సాయంగా చెక్కులు అందజేశామని అని పేర్కొన్నారు. అలాగే ఆగస్టు నెలలో వచ్చిన వరద బీభత్సానికి మణుగూరు అశ్వాపురం మండలాల్లో వరద బీభత్సం సృష్టించింది. వీళ్ళందరి కోసం 2600 కుటుంబాలను ఒక్కొక్కరికి 16 వేల రూపాయలు చొప్పున నాలుగు కోట్ల 29 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

వరదలు బీభత్సంలో చనిపోయిన మృతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ఒకటి రెండు మూడు ఫేసుల్లో 15 వేల 500 మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా, 134 కోట్ల 9 లక్షల 50 వేల రూపాయలు వెచ్చించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే రైతు బోనస్ 78.538 మందికి మూడు కోట్ల 92 లక్షల 69 వేల రూపాయలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులకు పంట నష్టం 15. 8.5 మంది రైతులకు 22 కోట్ల 625 మందికి నష్టపరిహారం కింద చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న ఐటిఐ మణుగూరు కృష్ణసాగర్ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వం అపు గ్రేట్ చేయడం జరిగిందని అని పేర్కొన్నారు. అలాగే గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఫ్రీ గాను 39.41 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 39 లక్షల 840 రూపాయలను ఖర్చు చేస్తుందని అని పేర్కొన్నారు.

అలాగే 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్ 15,000 మందికి గాను 14 కోట్ల 39 లక్షల రూపాయల నిధులను వెచ్చించడం జరిగిందని అని తెలిపారు. పలు రకాల పెన్షన్లు ద్వారా 26,713 మంది లబ్ధిదారులకు గాను 71 కోట్ల నాలుగు లక్షల 35 వేల రూపాయలు హెచ్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే మహిళలకు లబ్ధి పొందే డ్వాక్రా రుణాలు ద్వారా 24 కోట్ల రూపాయలు మహిళలకు రుణాలు పేరుతో మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నా రు. అలాగే నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్స్ ఇంటిగ్రేట్స్ స్కూల్ మంజూరు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ ఉద్యోగులు కూడా పర్మినెంట్ ఉద్యోగస్తు లాగా బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్నడూ లేని విధంగా సింగరేణి సంస్థలో పనిచేస్తూ కార్మికుడు మృతి చెందితే కోటి రూపాయలు నష్టపరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని అని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కోసం 9,40,000 హెచ్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీకి అనేక సవాళ్లు ఎదురైన సవాలను అధిగమిస్తూ ప్రజాసంక్షేమ కోసం పని చేసిందని అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు విమర్శలను సైతం పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ దిశగా పయనించిందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గానికి తలమానికంగా ఉన్న పులుసుబంత ప్రాజెక్టు నిర్మాణం రేగులుగండి చెరువు పేరంటాల చెరువు పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దామని ఆయన పేర్కొన్నారు. అలాగే మణుగూరు మున్సిపాలిటీ పై స్పందిస్తూ ఎమ్మెల్యే ప్రజల నిర్ణయం ప్రకారమే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అది కేవలం ప్రజా సంక్షేమ కొరకే ఉపయోగపడుతుందని అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనేకమంది పాల్గొన్నారు.

## చౌక దుకాణాలను బలోపేతం చేయాలి



ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**కారేపల్లి డిసెంబర్ 7 నినాదం న్యూస్:**
పేదలకు ఆహార భద్రత కల్పించే చౌకదుకాణాలను బలోపేతం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి డిమండ్ చేశారు. శనివారం చౌకదుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో కారేపల్లి మండలంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ చౌకదుకాణాలు కేవలం బియ్యం పంపిణికే పరిమితం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్‌కు నివారించటానికి, అధిక ధరల నుండి పేదలను రక్షించటానికి రేషన్ షాపుల ద్వారా కేరళ తరహాలో సన్న బియ్యంతో పాటు 14 రకాల వస్తువులను అందజేయాలన్నారు. తెల్లరేషన్ కార్డులు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని, 10 ఏండ్లుగా రేషన్ కార్డులేక అనేక కుటుంబాలు అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం చౌకదుకాణాలపై నిఘా ఏర్పాటు చేయటం ద్వారా ప్రజాపంపిణి వ్యవస్థ పటిష్టపడుతుందన్నారు. ప్రజాపంపిణి వ్యవస్థపై సంతకాల సేకరించి జిల్లా కలెక్టర్‌కు అందజేయున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేకల మౌనిక, బానోత్ శారద, పచ్చిపాల గురులక్ష్మి, ఇదిగాని శారద, కే.రమ్య, వెంకటమ, లలిత, పద్మ, రాంబాయి, రాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కొరకు మండల దీక్ష

**- తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కో ఆర్డినేటర్ షేక్.మహమూద్ పాషా**

**ఆళ్లపల్లి డిసెంబర్ 7 నినాదం న్యూస్**
పర్యావరణ పరిరక్షణ కొరకు ఏక భుక్త (ఒంటి పూట భోజనం) మండల దీక్ష చేస్తున్నట్లుగా తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కో ఆర్డినేటర్ జాకారం మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా తెలిపారు. వాయు, జల, భూ కాలుష్యాల వల్ల ప్రజల జీవితాలు అస్తవ్యస్తం అవుతున్న నేపథ్యంలో భగవంతుని,నా ఆధ్యాత్మిక గురు దేవులు శ్రీ మౌంట్ కైలాష్, నా హయ్యర్ సోల్, సమస్త గురువులు, యో గులు, సిద్ధులు, మహావతారాలు దివ్య ఆశీస్సులతో పర్యావరణం పరిశు ద్ధంగా మారి ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలి అనే సత్సంకల్పంతో ఈ దీక్ష చేస్తున్నట్లుగా పాషా ఓ ప్రకటనలో తెలిపారు. దీక్ష డిసెంబర్ 8,2024 నుండి జనవరి 16, 2025 వరకు కొనసాగుతుందని ఈ దీక్షలో భాగంగా ఉదయం, సాయంకాలం వేళల్లో గింజలు/ పండ్లు/జావ మొదలైనవి మధ్యాహ్నం వేళలో భోజనం స్వీకరిస్తూ..దీక్ష చేయడం జరుగుతుందని పాషా తెలిపారు. అందరి సహాయ, సహకారాలతో దీక్ష దిగ్విజయంగా పూర్తి అవ్వాలని మనస్ఫూర్తిగా వారు కోరుకున్నారు.



## యాదవుల హృదయాలలో చిరస్థాయిగా చిత్తారు శ్రీహరి యాదవ్

**- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య**

**వైరా డిసెంబర్ 07 (నినాదం న్యూస్)**
యాదవుల హృదయాలలో చిరస్థాయిగా చిత్తారు శ్రీహరి యాదవ్ అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్యలు కొనియాడారు. వైరా మండల పరిధిలోని అష్టగుర్తి గ్రామానికి చెందిన చిత్తారుశ్రీహరి యాదవ్ అతి చిన్న వయసులోనే రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకొన్నారని పేర్కొన్నారు. చిత్తారు శ్రీహరి యాదవ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల నాయకుల మన్ననలు పొంది అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ లో గుర్తింపు పొందినటువంటి వ్యక్తి చిత్తారు శ్రీహరి యాదవ్ అన్నారు. అప్పటి ఎంపీ నామా నాగేశ్వరరావు రైట్ హ్యాండ్‌గా చెప్పుకునే వ్యక్తిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. అటువంటి వ్యక్తి మన మధ్య లేక 13 సంవత్సరాలు గడిచిపోయింది అని అంటే నమ్మలేకుండా ఉన్నాము అని స్వగ్రామం అయినటువంటి అష్ట గుర్తి గ్రామ ప్రజలు, పరిసర గ్రామ ప్రజలు శ్రీహరి యాదవ్ తో పరిచయం ఉన్న వ్యక్తులు ప్రతి ఒక్కరు కూడా చెప్పుకునే స్థాయికి ఎదిగిన వ్యక్తి శ్రీహరి యాదవ్ అని, వారు లేని లోటు ఇప్పటికీ అలాగే మిగిలి ఉందని వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. వారు చేసిన సేవలకు గుర్తింపుగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్మించిన ఖమ్మంలో ఉన్న గోకుల కృష్ణ సేవా సమితి భవనానికి చిత్తారు శ్రీహరి యాదవ్ స్మారక భవనంగా నామకరణం చేయాలన్నారు. గతంలో కొంతమంది వ్యక్తులు అడ్డుకోవడం వలన నామకరణం చేయలేకపోయామని, నామకరణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన దివంగత కీర్తిశేషులు చిత్తారు శ్రీహరి యాదవ్ 13వ వర్ధంతి కార్యక్రమం వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గొప్ప మహానాయకుడు, వారి ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని, యాదవులంతా ఏకమైతే మనకు రాని పదవి అంటూ ఉండదని, మన యాదవుల కోసం ఏదో ఒకటి చేయాలని ప్రతిసారి, ప్రతి సందర్భంలో శ్రీహరి అనేవాడని వక్తలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, లింగరాజు యాదవ్, రాచబంటి వంశీ, దుద్దుకూరి చందర్రావు, చిత్తారు నాగరాజు, వాకదాని కోటేశ్వర రావు చిత్తారు పుల్లయ్య యాదవ్, చెప్తారు మల్లేశం బొమ్మ వెంకటేశ్వర్లు, చిత్తారు కృష్ణయ్య చిత్తారు నాగేశ్వరరావు, గుమ్మ కృష్ణమోహన్ వీరభద్రం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పోడులో ఉద్రిక్తలకు స్వస్తి పలకాలి

**- ఐటీడీఏ లేక అందని సంక్షేమ పకాలు : గిరిజన సంఘం**

**కారేపల్లి డిసెంబర్ 07 నినాదం న్యూస్**
ఏజన్సీలో పోడు ఉద్రిక్తలకు ప్రభుత్వం ఫలికేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లిలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో దుగ్గి కృష్ణ మాట్లాడుతూ పోడు సమస్య ఇంకా పరిష్కారం కాలేదన్నారు. గిరిజనులతో పాటు గిరిజనేతర పేదల సాగులో ఉన్న పోడుపై తాత్సర్యం లేకుండా పేదలకు హక్కులు కల్పించాలన్నారు. హక్కు పత్రాలు ఉన్న పోడులో బోర్ల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ లేక సంక్షేమ పథకాలకు గిరిజనులు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చి విస్మరించిందన్నారు. గిరిజనుల అభివృద్ధికి పాలకులలో చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. జిల్లాలోని ఏజన్సీ మండలాలలో ప్రభుత్వ డిగ్రీ, సాంకేతిక విద్యా కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీలు భర్తీ చేయాలని, గిరిజన విద్యాలయాల్లో వసతుల కల్పనలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. గిరిజన సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో గిరిజన సంఘం నాయకులు కరపటి సీతారాములు, బండ్ల జోగయ్య, చరప వీరస్వామి, మల్లయ్య, సూరబాక ధనమ్మ, గంగరాజు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ పాఠశాలనైనా కుత్బుల్లాపూర్‌కు తీసుకురావాలి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి జవహర్ నవోదయ పాఠశాలలను మంజూరు చేయగా అందులో ఒకటి మేడ్చల్ జిల్లాకు కేటాయించబడిన నవోదయ పాఠశాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు ఎమ్ఎల్ఏ, ఎమ్ఎల్‌సిలు కలిసి కుత్బుల్లాపూర్‌కు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ కోరారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్‌కు మంజూరైన గురుకుల కళాశాల,మెడికల్ కళాశాల,గురుకుల విద్యాలయంలు ఇతర ప్రాంతాలకు తరలి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి గురించి ఇప్పటివరకు సిపిఐ తప్ప ఇతర రాజకీయ పార్టీలు నేటివరకు మాట్లాడిన సందర్భాలు కానీ, వాటిని ఇక్కడికి తీసుకురావడనికి ఎటువంటి ప్రయత్నాలు చెయ్యలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ కంగ్రెస్ నాయకులు,స్థానిక శాసన సభ్యుడు వివేకానంద లు ప్రత్యేక చోరువ తీసుకొని అన్ని రాజకీయ పార్టీలను సీఎం దగ్గరికి తీసుకెళ్లి మన ప్రాంతానికి మంజూరు అయిన వాటిని మన ప్రాంతానికి వచ్చే లాగా చూడాలని అన్నారు. ఒకవేళ వారికి ప్రజల పై ప్రేమ లేకపోతే, వారికి సమయం లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను ఆహ్వానిస్తామని అప్పుడు తేదీ ఖరారు చేసి వెళ్దామని దానికైనా సిద్ధం కావాలని ఉమా మహేష్ కోరారు.

# పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను 12లోగా తెలపండి : ఎంపీడీఓ


**శంషాబాద్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**



పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యంతరాలను తెలియజేయాలని శంషాబాద్ ఎంపీడీఓ మున్ని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గత నెల 28న మార్గదర్శకాలు జారీ చేసిందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా డిసెంబర్ 7వ తేదీన మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించామన్నారు. వీటిని పరిశీలించి రాజకీయ నాయకులు, సాధారణ పౌరులు ఎవరైనా సరే వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చని ఆమె సూచించారు.

# జీడిమెట్ల డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పులి సందీప్ గౌడ్

**- కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదరాగం కలిసిన పులి సందీప్ గౌడ్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఎన్నికైన నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన పులి సందీప్ గౌడ్ కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ ఎన్నికైన వారందరినీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, జి బాలప్ప, డివిజన్ అధ్యక్షుడు బేకు శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, పులి అనిల్, అంజి, మల్లారెడ్డి, పులి వినయ్, యాస్కి ప్రవీణ్, పులి భాస్కర్, సోను, చంద్రశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ మహాసభలకు ర్యాలీగా తరలిన సిపిఎం నేతలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**



భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్ట్) సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడో మహాసభల సందర్భంగా గాజులారామారం దివిజన్ రోడమేస్త్రి నగర్లో పార్టీ జండా ఆవిష్కరణ చేసి ర్యాలీతో ప్రగతి నగర్‌కు శనివారం నాడు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న, సలీం శంకర్, పార్టీ మండల నాయకులు రావుల స్వాతి, పసుల అంజయ్య, ఈ దేవదానం, డి కరుణాకర్, జాకీర్ అంబయ్య, భాష, పార్టీ కార్యకర్తలు మల్లారెడ్డి, ఆంజనేయులు, ముక్తార్, ఆరిఫ్, నర్సింలు, సాయి, ఖలీల్, షఫీ, సద్దాం, వజీర్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గెలిచిన నేతలకు సొంటి రెడ్డి పున్నా రెడ్డి శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షునిగా మౌనిష్ యాదవ్, సూరారం డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మందవ శివకుమార్ ు గెలిచారు. గెలిచిన యూత్ నేతలు టిపి సిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన యువ నేతలను సొంటి రెడ్డి పున్నారెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు ఆశీస్సులు అందజేశారు.



# పేద విద్యార్థులకు నోవా ఇఎన్‌టి అండ అభినందనీయం

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**

పేద విద్యార్థులకు నోవా ఇఎన్‌టి అండగా నిలవడం అభినందనీయమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ప్రభుత్వం పాఠశాలలో నోవా ఈ.ఎన్.టీ వారి సౌజన్యంతో బిఆర్ఎస్ వింగ్, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఈ.ఎన్.టీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద పిల్లలకు అండగా నిలిచి నోవా ఈ.ఎన్.టి ఆసుపత్రి డాక్టర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం చేయడం ఆనందాయకంగా ఉందని ఎమ్మెల్యే మాధవరం అన్నారు. ఈ చికిత్స కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షలు చేసిన తర్వాత ఎలాంటి అవసరాలు ఉన్న వారిని ఆదుకోవడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రతి ఆసుపత్రి వాళ్ళు సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఏం.ఈ.ఓ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, బిఆర్ఎస్ యూత్ వింగ్ చైతన్య యాదవ్,సంతోష్ యాదవ్,హుడిగి మహేష్, లోకేష్,అఖిల్, ఫణి తదితరులు పాల్గొన్నారు.



**పలు ఆశ్రమాలకు పిఎన్ఎం స్కూల్ బియ్యం పంపిణీ**

నిరుపేదలకు వృద్ధులకు అనాథలకు అండగా నిలిచి పిఎన్ఎం స్కూల్ యాజమాన్యం ఆదుకోవడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి పిఎన్ఎం స్కూల్ ఆధ్వర్యంలో శివానంద ఆశ్రమం, అమ్మ నాన్న ఫౌండేషన్, వైదేహి ఫౌండేషన్ వారితో పాటు మరికొన్ని ఆశ్రమాలకు ఉచితంగా 90 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పిఎన్ఎం స్కూల్ ఏర్పాటు నాటినుండి ప్రతి సంవత్సరం సామాజిక సేవలు అందించడంలో ముందుంటుందని వృద్ధులకు, అనాథలకు సరుకులను పంపిణీ చేయడం సంతోషమన్నారు. ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం గర్వకారణమని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపట్ల హనుమంత రావు, అశ్విని సుబ్బారావు, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

**దివ్యాంగులకు పరికరాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే**

ప్రభుత్వం నుంచి దివ్యాంగులకు రావలసిన పరికరాలను అందించవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వికలాంగులకు బ్యాటరీ త్రీ వీల్ సైకిళ్లు, సంక కర్రలు చేతి కర్రలను వీల్ కుర్చీలను అందించారు. వికలాంగుల అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు అందించాల్సిన పరికరాలను, ఈ ప్రభుత్వం వికలాంగుల పెంచిన పెన్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వికలాంగులకు అండగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉంటాడని గతంలో తన సొంత నిధులతో వందల మందికి ఉచితంగా మోటారు సైకిళ్లను అందించామని రాబోయే రోజుల్లో మరి కొంతమందికి ఉచితంగా మోటార్ సైకిళ్లు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వికలాంగులకు రావాల్సిన పరికరాలను వచ్చే విధంగా అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు నాగేశ్వరావు రాష్ట్ర నాయకులు బుద్ధికొండ కిరణ్ , అధ్యక్షులు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో విజయం ఖాయం

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి**



**కూకట్ పల్లి, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**

జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో ఈసారి కాంగ్రెస్ విజయం ఖాయమని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా కూకట్ పల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్‌ఎంసితో పాటు మేడ్చల్ జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందజేస్తామన్నారు. 6 గ్యారంటీల హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని విమర్శించారు. బిజెపి, బీఆర్ఎస్ రెండు ఏకమై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఒకటేనని చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సర్వతోముఖాభివృద్ధి కృషిలో భాగంగా మూసి ప్రక్షాళనతో హైదరాబాద్ నగర ఖ్యాతిని పెంచడంతోపాటు నల్గొండ జిల్లా రైతులకు మేలు చేసే కార్యక్రమం చేపడితే ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసి అభివృద్ధి, ప్రక్షాళన ఆగదని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రంలో ఉన్న నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల దురుద్దేశ పూరిత విమర్శలకు ఆకర్షితులై వారి మాటలు నమ్మితే నష్టపోతారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాత మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నియోజకవర్గం పార్టీ ఇంచార్జీ బండి రమేష్, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# టీం సాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**అల్వాల్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ యువ విభాగం బీజేవైఎం జాతియ కోశాధికారి, అస్సాం ఇంచార్జి 'టీం సాయి' వ్యవస్థాపక సభ్యులు శ్రీ పీఎం సాయి ప్రసాద్ నేతృత్వంలో, డిసెంబర్ 7వ తేదీన కౌకూర్ బస్టాప్ వద్ద ప్రత్యేక వైద్య బృందంతో ఉచిత వైద్య క్యాంపును నిర్వహించారు.. గతంలో కూడా ఆయుష్మాన్ మల్కాజిగిరి పేరుతో టీం సాయి ఆధ్వర్యంలోనే పలు ప్రదేశాలలో వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగింది, మొదట క్యాంపు మౌలాలిలోని, రెండవ క్యాంపు మచ్చ బొల్లారంలోని వజ్ర వెంకీ కమ్యూనిటీ హాలులో, మూడవ క్యాంపు వడ్డేటి యాదవ సంఘం కమిటీ హాలులో, నాలుగవ క్యాంపు యాప్రాల్ బండ బస్తీలోని, ఐదవ క్యాంపు వెంకటాపురం డివిజన్ లో, ఆరవ క్యాంపు మల్కాజ్‌గిరిలో, ఈరోజు మచ్చబొల్లారం డివిజన్ లోని కౌకూరు బస్టాప్ నందు ఏడవ ఉచిత వైద్య క్యాంపును నిర్వహించడం జరిగింది. శనివారం నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తరుణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు డి. వెంకటేష్, పద్మిని అజిత్ సాయి ప్రకాష్ చౌదరి, మల్లికార్జున్ యాదవ్, ఆంథోని రవి కిరణ్, డా. సత్య నారాయణ బాబు, పక్కా శివ అవినాష్, సుజాత రజనీకాంత్, సుదర్శన్, ప్రదీప్, నిఖిల్, ఆదిత్య, రాజేష్ యాదవ్, రమేష్ యశ్వంత్, శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ

**అల్వాల్, డిసెంబర్,7( నినాదం న్యూస్)**

అల్వాల్ సర్కిల్ వెంకటాపురం ప్రాంతం అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగింది. శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ మహా పడి పూజ కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీ గణపతి, కుమార స్వామి, అయ్యప్ప స్వామికి పలు రకాల పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు స్వామి వారి నామ స్మరణ చేస్తూ పరవశించిపోయారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు (స్వాములకు భిక్ష), అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమానికి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, ఎంబిసి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, శరణ్ గిరి, పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# వివిధ కార్యక్రమాల్లో పూర్ణ శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్ )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ చంద్రబోస్ నగర్ లోని ఫాథర్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం మహాదేవ్ పురంలో లక్ష్మీ గణపతి రియలేస్టేట్ కార్యాలయం ప్రారంభించారు. గాజులరామారం దేవేందర్ నగర్ లోని షణ్ముఖ పీఠం శ్రీ వల్లి దేవ సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి





కళ్యాణ మహోత్సవంలో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సరూర్నగర్ స్టేడియంకు తరలిన బిజెపి శ్రేణులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్)**

కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన బిజెపి బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ నుంచి బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన డివిజన్ అధ్యక్షులు సాయిన ాథ నేత ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువ మోర్చా మీడియా కన్వీనర్ రేవతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, సీనియర్ నాయకులు రాజు యాదవ్, సదానంద్, నరేష్ గౌడ్, జ్యోతి, రమాదేవి, అంజమ్మ, లక్ష్మణ్ గౌడ్, నవీన్, మహేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులే... ఉపాధ్యాయులైన వేళ

**చేవెళ్ల డిసెంబర్ 07 (నినాదం న్యూస్):**

చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల లోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఒక్క రోజు ఉపాధ్యాయులుగా తమ అనుభూతిని వ్యక్తం చేశారు. ఉపాధ్యా యులుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రుడు, జనార్దన్, బాలలింగం, రవీందర్, మల్లేశం, జయశ్రీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# శంకరపట్నంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం న్యూస్ ) :** మృతుల కుటుంబాల పరామర్శ,మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం శంకరపట్నం మండలంలో సుడిగాలి పర్యటన జరిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. కేశవపట్నంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఆరీఫ్, లింగాపూర్లో గూడ మల్లారెడ్డి, మెట్ పల్లిలో దర్శనాల భూమయ్య, తాడికల్ లో రాజ్ మహ్మద్ వివిధ కారణాలతో మరణించగా, వారి కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పరామర్శించి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతిపట్ల వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఈ పరామర్శల కార్యక్రమాల్లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, పార్టీ నాయకులు షారుఖ్, అజయ్, ఇసామొద్దీన్, తడిసిన నారాయణ రెడ్డి, గొట్టె మధు, కవ్వ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి,కొముురెల్లి, నారాయణ, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్

- నా గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు
- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై కష్టపడి పని చేస్తా
- ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల ప్రశాంత్



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన తేలుకుంట్ల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసిన ఆయనకు ఆన్లైన్ ద్వారా ఓటు వేసి గెలిపించిన యువతీ యువకులకు ప్రశాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా మొదటి స్థానంలో గెలుపొందానని నాపై నమ్మకం ఉంచిన గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు

## బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం ఇచ్చిన కురుమ సంఘం

- కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం న్యూస్) :** శనివారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ కి వినతి పత్రం అందజేసిన కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ, గతంలో కురుమలకు 1970–71కి ముందు ఉన్న అర్ధ సంచార జాతులు ఎస్ ఎన్ టి రిజర్వేషన్ పునరుద్ధరించాలి. గొర్రెల పెంపకం దారులైన కురుమలు సమాజానికి దూరంగా అడవులలో ఎండనక, వాననక గొర్రెల మేత కోసం వివిధ ప్రాంతాలు తిరుగుతూ, మన్నెం పేరుతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లుచూ కుటుంబాలకు, ఊరికి దూరంగా గొర్రెలను చిన్న పిల్లల కంటే ఎక్కువగామంచిగా ప్రాణానికి ప్రాణంగా చూసుకుంటూ అడవి జంతువులను, క్రూర మృగాలను, విష సర్పాల నుండి తనను, తన గొర్రెలను కాపాడుకుంటూధైర్య సాహసాలతో ఎదుర్కొంటూ కొవ్వతిలాగా తను కాలుచు, వెలుగునిస్తున్నట్టుగా సమాజానికి ఫంక్షన్లకు స్వచ్ఛమైన మాంసాన్ని అందించుచున్న గొర్రెల కాపరికి గతంలో సెమీ నోమాటిక్ ట్రైబ్స్ 7% రిజర్వేషన్ ఉండేది. ప్రస్తుతం బీసీ కులాలతో పోటీపడే స్థితిలో లేనందున ప్రభుత్వం నుండి తమకు వచ్చిన వాటాను తాము అనుభవించాలంటే విద్య ఉద్యోగం రాజకీయ ఆర్థిక సాంఘిక సామాజిక రంగాలలో సమాన వాటపొందాలంటే, అందుకోవాలంటే ఎస్ ఎన్ టి రిజర్వేషన్ పునరుద్ధరించాలి. లేదా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1971లో అప్పుడున్న బీసీ కులాల జనాభా ప్రాతిపదికన బీసీల ఏబిసిడి వర్గీకరణ జరిగినది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణలో ఉన్న కొన్ని కులాలు ఆంధ్రప్రదేశ్లో లేనందున, ఆంధ్రప్రదేశ్లోని కొన్ని కులాలు తెలంగాణలో లేనందున ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న కుల గణన కులాల జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరి వాటా వారికి అందే విధముగా బీసీ కులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలని కోరనైనది.

## కరీంనగర్‌లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన శనివారం రోజున డిసిసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి ముఖ్య కోఆర్డినేటర్ పాల్గొన్న మాజీ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి .పురుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆరెపల్లి మోహన్ , టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి, బ్లాక్ క్ఞాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలి

- ఏడాది పూర్తి చేసుకున్న మహాలక్ష్మి పథకం
- అమ్మికుంటలో ఆటో కార్మికుల బంద్ ప్రశాంతం




**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ఆటో కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఆటోలకు బంద్ కు పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం జమ్మికుంట పట్టణ మండల పరిధిలోని ఆటో కార్మికులు తమ ఆటోలను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మీడియాతో మాట్లాడుతూ, గత సంవత్సరం క్రితం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి న వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్టి మా కడుపులు కొట్టారని గత సంవత్సర కాలంగా గిరాకీలు లేక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయినా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా తలరాతలు మారుతాయి అని సంతోషపడి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే గెలిచిన తర్వాత మాకు బస్మాసుర హస్తాన్ని అందించి నా జీవితాలను ఆగం చేస్తున్నాడని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది ఆటో కార్మికులు ప్రతిరోజు ఆటో నడుపుకొని జీవనం కొనసాగిస్తున్నారని మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయడంతో వారి జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని వారు తెలిపారు. ప్రభుత్వం ఆలోచించి మహాలక్ష్మి పథకాన్ని రద్దుచేసి ఆటో కార్మికుల జీవితాలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్ పోతిరెడ్డి మల్లయ్య అన్వేష్ ఆకోజు శ్రీనివాస్ దేవేందర్ మహమ్మద్ నయీమ్ పోగుల పోచయ్య రాండ్ల రమేష్ జీడి కుమార్ కంది రమేష్ పూదరి ప్రవీణ్ మారేపల్లి శ్యామ్ ఏ రమేష్ రాంబాబు ఇమామ్ మధు అఫ్జల్ ఇమామ్ కరుణాకర్ డి మధు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాఠశాలల్లో ప్రణవ్ ఆకస్మిక తనిఖీలు

- విద్యార్థుల్లో ధైర్యాన్ని,భరోసా నింపడానికే
- పిల్లలతో కలసి మధ్యాహ్న భోజనం
- పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలిగిచొద్దు
- ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించం
- నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్





**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :** గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల సౌకర్యాలు చేపడుతున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక,సైదాపూర్ మండలాల పరిధిలోగల ఎంజెపిబిటి బాలుర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వసతులపై ఆరాతీసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.గతానికంటే భిన్నంగా విద్యార్థుల డైట్ విషయంలో అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని,మధ్యాహ్న భోజన విషయంలో ఇంటిని మరిపించేలా మంచి పౌష్టికాహారాన్ని అందజేసేలా కృషి చేస్తున్నామని,పదేళ్లుగా పెరగనటువంటి డైట్,కాస్మోటిక్ చార్జులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 40 శాతం పెంచామని ఇది పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అవస్థవాలు మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కూడా పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేసిన తర్వాత సౌకర్యాలపై ఆరా తీయాలని సూచించారు.ఈ విషయంలో సంబంధిత అధికారులతో ఇప్పటికే పలుమార్లు మాట్లాడామని నాణ్యత విషయంలో ఎక్కడ తగ్గకూడదని ఇప్పటికే పలు సూచనలు చేసినట్టు తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి కాంట్రాక్టర్ల సంబంధాలతో ప్రభుత్వం పై బురద చల్లె ప్రయత్నం చేస్తే చూస్తూఊరుకోమని హెచ్చరించారు.పాఠశాలలను సందర్శించినపుడు పిల్లలు,వారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని ఇది బీఆర్ఎస్ నాయకులు గమనించాలని కోరారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం
- కుళ్ళు కుతంత్రాలతో అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ గోబెల్స్ ప్రచారం
- మాజీమంత్రి, ప్రజా పాలన విజయోత్సవాల కరీంనగర్ ఇన్‌ఛార్జ్ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి




**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం న్యూస్) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఏడాది ప్రజా పాలనలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని మాజీ మంత్రి ప్రజా పాలన విజయోత్సవాల కరీంనగర్ ఇన్చార్జ్ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన విజయ సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ చరిత్రలో 21 లక్షల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వ్యవసాయ రంగానికి ఒకే సంవత్సరంలో 54,280 కోట్ల రూపాయలను ఖర్చు చేసిన రైతు ప్రభుత్వంగా దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించింది అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, మహాలక్ష్మి లో గ్యాస్ మహాలక్ష్మి గ్యాస్ పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఉచితంగా సిలిండర్లను, గ్యాస్ సబ్సిడీని ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గృహ జ్యోతిలో 200 యూనిట్ల లోపు లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. త్వరలో చేయూత కింద సామాజిక పింఛన్లను పెంచడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లను సైతం ప్రభుత్వం ఒక నియోజకవర్గానికి 3500 చొప్పున దాదాపు తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల 6వేల ఇండ్లను మంజూరు చేయబోతుందన్నారు. అబద్ధాలు ప్రచారాలు చేసిన అద్భుత కల్పనలు ఇంకెన్ని చెప్పిన ప్రజలు ఈ రెండు పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని దుయ్యబట్టారు రాబోయే 15సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వ పనితీరే నిదర్శనం అన్నారు. కరీంనగర్ జిల్లాలో కేంద్ర మంత్రి ఉన్న జిల్లా అభివృద్ధి కోసం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏ ఒక్క రూపాయి తీకపోగా కేవలం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కోసమే బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవి దక్కించుకున్నట్టు ఉందని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,ఎం డి తాజ్, సమద్ నవాబ్, పులి ఆంజనేయులు గౌడ్, కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్ ,గడ్డం విలాస్ రెడ్డి, పురం రాజేశం, రాచకొండ ప్రభాకర్ ,మల్యాల సుజిత్ కుమార్, అబ్దుల్ రహమాన్ ,కాం రెడ్డి రామ్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, చర్ల పద్మ ,అహమ్మద్ అలీ ,హర్ష మల్లేశం, ఆకుల ప్రకాష్, చారకొండ బుచ్చిరెడ్డి , కాసెట్టి శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్ ,పిట్టల శ్రీనివాస్, ఆకుల నరసయ్య, మెండి చంద్రశేఖర్ ,మేకల నరసయ్య, సలీముద్దీన్, ఎలగందుల మల్లేశం, పాడిశెట్టి భూమయ్య ,ముస్తాక్ హైమద్, దన్నా సింగ్, ఆమేర్ ,సిరిపురం నాగప్రసాద్, వెన్నెం రజిత రెడ్డి ,మాలోతు మహాలక్ష్మ తదితరులు పాల్గొన్నారు

## పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి

- మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ అభివృద్ధికి తోడ్పడుతున్న పట్టణ ప్రజల నుండి ఇంటి పన్నులు, నల్ల పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. పట్టణంలోని ప్రజలు పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించా లని అన్నారు. నేటికీ51.37 శాతం వాసులు అయినవి. 100 శాతం వసులు చెయ్యాలి అని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్ , రెవెన్యూ అధికారి భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## నేషనల్ కాన్ఫరెన్స్‌కి ఎంపికైన పారమిత ఉపాధ్యాయుడు



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం న్యూస్) :** 13వ జాతీయ సదస్సులో ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అప్రోచ్‌పై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించడానికి స్థానిక కరీంనగర్ పట్టణంలోని పారమిత విద్యాసంస్థల సీనియర్ ఉపాధ్యాయుడు ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ హెడ్ లలిత్ మోహన్ సాహును యన్.సి.ఆర్.టి.ఇ ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ టి.యస్.వి.రమణ తెలిపారు. గణిత విద్యపై యన్.సి.ఆర్.టి.ఇ న్యూఢిల్లీలో జనవరి 2-4, 2025 మధ్య నిర్వహించబడుతుంది. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ జాతీయ సదస్సును సైన్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో విద్యా శాఖ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ యన్.సి.ఆర్.టి.ఇ నిర్వహించడం జరిగింది. ప్రముఖ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి. యన్.ఇ.పి. 2020 జాతీయ విద్యా విధానం పాఠశాల పిల్లల కోసం జాతీయ కరికులం ఫ్రేమ్‌వర్క్ 2023 ఆధారంగా వినూత్న బోధనా పద్ధతులు, మూల్యాంకన పద్ధతులు, బోధన నేర్చుకునే గణితానికి అత్యాధునిక విధానాలను అన్వేషించడం సదస్సు యొక్క ప్రధాన లక్ష్యం. జాతీయ సదస్సులో ప్రదర్శన కోసం . సాహు తయారు చేసిన పరిశోధనా పత్రం కారకాల అధ్యయనం కింద ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్–ఆధారిత అభ్యాస విధానం ద్వారా ఫైలోటాక్సీ ఫైబొనాక్సీ సీక్వెన్స్‌తో దాని సహసంబంధాన్ని ప్రభావితం చేస్తుంది.థీమ్ గణిత విద్యలో ఇంటర్ డిసిప్లినరీ విధానాలు. జాతీయ విద్యా విధానాన్ని సమలేఖనం చేస్తూ, పాఠశాల పాఠ్యాంశాల్లో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ద్వారా సైన్స్ గణిత అభ్యాసాన్ని ఎందుకు ఎలా ఏకీకృతం చేయాలనే దానిపై ప్రధాన పరిశోధనా అధ్యయనం దృష్టి సారించింది.పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు జాతీయ సదస్సు కి ఎంపికైన ఉపాధ్యాయున్ని ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యావేత్తకు అవకాశం ఇవ్వండి

- వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ
- సిరిసిల్ల, వేములవాడ గ్రంథాలయాల్లో వూట్కూరి రవీందర్ రెడ్డి ప్రచారం



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం న్యూస్) :** ఉద్యోగ,నిరుద్యోగ విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న అల్ఫో ర్స్ నరేందర్ రెడ్డికి రానున్న కరీంనగర్ నిజామాబాద్– ఆదిలాబాద్– మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన సోదరుడు ఊట్కూరు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రం, వేములవాడ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని వెల్లడించారు.. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకి గ్రంథాలయాలకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులు డిసెంబర్ 9 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## జమ్మికుంట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంపై హైకోర్టు స్టే

**జమ్మికుంట, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార ప్రక్రియను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పుల్లూరి స్వప్న, అలియాస్ బొడ్డు స్వప్న ఎన్నిక చెల్లదంటూ పిటిషనర్ నాగంకృష్ణకిష్టయ్యహైకోర్టునుఆశ్రయించారు.హైకోర్టు న్యాయవాది పాదం రాజేందర్ వాదనలు వినిపిస్తూ, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సి మహిళ కు రిజర్వు అయిందని, అయితే చైర్మన్ గా ఎన్నుకోబడిన మహిళ స్కూలు రికార్డ్స్ లో బీసీ వడ్రంగి గా ఉండగా, తర్వాత తప్పుడు ఎస్సీ కుల సర్టిఫికేట్ పొందారని, దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకి ఫిర్యాదులు చేశాం అని తెలిపారు. అదే విధంగా తన కులముపై సమగ్ర విచారణ జరపాలని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికైన మహిళ కులం నిర్ధారణ పై విచారణ చేసి రెండు రోజుల్లో కోర్టుకు నివేదిక అందజేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి సంబంధిత కలెక్టర్ ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార ప్రక్రియను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

## షాద్‌నగర్ ఎమ్మెల్యేపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడను నిరసిస్తూ జమ్మికుంట వెలమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే శంకర్ మీద పోలీస్ స్టేషన్లో, ఫిర్యాదు చేశారు, ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ వెలమ సంఘానికి షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి,తన పదవికి రాజీనామా చేయాలని జమ్మికుంట వెలమ సంఘం నాయకుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తక్కపెల్లి రాజేశ్వరరావు, సత్యనారాయణ రావు, కళాధర్ రావు, రామారావు, ప్రభాకర్ రావు, పుల్లూరి సంపత్ రావు, తదితరులు నాయకులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవం

- హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పిట్టలవాడ అంగన్వాడీ కేంద్రంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి గర్భవతులకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవం పై అవగహన కల్పించినారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే సేవలు, వైద్య పరీక్షలు గర్భవతులకు క్లుప్తంగా వివరించారు. గర్భవతులు పోషకహారం తీసుకోవాలని, ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు, పండ్లు, బెల్లం పట్టిలు, గ్రుడ్లు, పాలు మొదలగునవి తీసుకోవాలని సూచించారు. గర్భవతులకు పాలిచ్చే తల్లులకు, తల్లి పాల ప్రాముఖ్యత గురించి, తల్లి పాలలో వుండే పోషకాల గురించి అవగాహన కల్పించారు. 6 నెలల వరకు కేవలం తల్లి పాలే ఇవ్వాలన్నారు. ఆ తర్వాత తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం పిల్లలకు ఇవ్వాలన్నారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకి రోగనిరోధక శక్తి పెరుగుతుందని, జబ్బులకు గురికాకుండా ఉంటారని, నీళ్ల విరోచనాలు, న్యూమోనియా వంటి జబ్బులు రాకుండా రక్షింపబడుతారని అన్నారు. తల్లి, బిడ్డకి పాలు ఇవ్వడం వల్ల, తల్లికి బిడ్డకి ప్రేమ, ఆప్యాయత, అనురాగం, అనుబంధం పెరుగుతాయని అన్నారు. తల్లి కి రొమ్ము క్యాన్సర్, గర్భషాయ క్యాన్సర్ వంటివి రాకుండా ఉంటాయన్నారు. బిడ్డకి బిడ్డకి ఎడం ఉండడం కొరకు తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా తల్లి పాలు ఇవ్వాలన్నారు. గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమాన్ని పిల్లలు అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆరోగ్య మహిళా కార్యకర్తలు సాజిదా పర్వీన్, రాధా, అంగన్వాడీ టీచర్ కవిత, ఆశాకార్యకర్త సుజాత, ఆయా తిరుమల గర్భవతులు, పాలిచ్చే తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కూటమి వచ్చాక విద్యారంగం నిర్వీర్యం - మేరుగ నాగార్జున



**అమరావతి, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమయ్యిందని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు మేరుగ నాగార్జున ఆరోపించారు. శనివారం తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యామీట్లను దగా మీట్లుగా అభివర్ణించారు. వైసీపీ హయాంలో విద్యా క్యాలెండర్ ప్రకారం ఫీజులు అందేవని పేర్కొన్నారు. రూ. 72వేల కోట్లు కేటాయించి విద్యారంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాలు విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడ్డాయని వెల్లడిరచారు. ప్రభుత్వం రూ. 3,900 కోట్ల బకాయిలను విడుదల చేయడం లేదని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం పెడితే చంద్రబాబు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని , ప్రభుత్వ కుట్రలకు విద్యారంగం పూర్తిగా నాశనమైందని విమర్శించారు. ఉన్నత విద్యామండలిలలో ఇరవై మంది వైస్ ఛాన్సలర్లను బెదిరించి రాజీనామాలు చేయించి ఇప్పటి వరకు ఎవరినీ కూడా భర్తీ చేయలేదని వెల్లడిరచారు. ప్రభుత్వ పాఠశాలలను కాకుండా ప్రైవేట్ పాఠశాలు అభివృద్ధి చెందాలనే కుట్రతో ప్రభుత్వం అడుగులు వేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులున్నాయని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలోని వర్సిటీలకు వైస్ ఛాన్సలర్‌ను ఎందుకు నియమించడం లేదని దుయ్యబట్టారు.

# తాము కోరుకుంటున్నది అదే

- మమత వ్యాఖ్యలపై సంజయ్ రౌత్ స్పందన



**న్యూఢిల్లీ, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** అవకాశం ఇస్తే ఇండియా కూటమి సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే. దీదీ ప్రకటనపై శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ తాజాగా స్పందించారు. తాము కోరుకుంటున్నది కూడా అదే అని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై మాట్లాడేందుకు త్వరలో కోల్‌కతా వెళ్లనున్నట్లు చెప్పారు. 'మమతా జీ అభిప్రాయం మాకు తెలుసు. ఆమె భారత కూటమిలో ప్రధాన భాగస్వామి కావాలనే మేమూ కోరుకుంటున్నాం. దీదీ అయినా, అరవింద్ కేజ్రీవాల్ అయినా, శివసేన అయినా.. మేమంతా కలిసే ఉన్నాం. ఈ విషయంపై మమతా బెనర్జీతో మాట్లాడేందుకు మేము త్వరలో కోల్‌కతా వెళ్తాం' అని సంజయ్ రౌత్ విలేకరుల సమావేశంలో అన్నారు. కాగా, ప్రతిపక్ష ఇండియా కూటమి పనితీరు పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బెంగాల్ వార్తా చానెల్ న్యూస్ 18 బంగ్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష కూటమికి సారథిగా వ్యవహరిస్తూ రెండు బాధ్యతలను సమర్థంగా నిర్వహించగల నని చెప్పారు. ఇండియా కూటమిని తాను ఏర్పాటు చేశానని, అవకాశం ఇస్తే కూటమి సజావుగా నడిచేలా చూసుకుంటానని మమత చెప్పారు. బెంగాల్ నుంచే కూటమిని నడిపించగలనని పేర్కొన్నారు.

# కుప్పంలో రెండు థియేటర్లు సీజ్

**చిత్తూరు, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** చిత్తూరు జిల్లా కుప్పంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు షాక్ తగిలింది. పుష్ప 2 చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లను అధికారులు సీజ్ చేశారు. దీనిపై అల్లు అర్జున్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుప్పంలో ఓ స్థానిక నేతకు చెందిన లక్ష్మీ, మహాలక్ష్మీ థియేటర్లలో పుష్ప 2 చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. అయితే తాజాగా ఈ రెండు థియేటర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. థియేటర్ల లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా, ఎన్‌వోసీ సర్టిఫికెట్ లేకుండానే సినిమాను ప్రదర్శిస్తున్నారంటూ నోటీసులు ఇచ్చారు. అర్ధాంతరంగా సినిమాను నిలిపివేసి మరీ థియేటర్‌కు తాళాలు వేశారు. దీంతో వీకెండ్‌లో సినిమా చూడాలని ఎంతో ఆశగా వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా థియేటర్‌లో సినిమాలు ప్రదర్శిస్తున్నారని అధికారులు చెబుతున్నప్పటికీ.. దీనివెనుక కక్ష సాధింపు ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో నంద్యాలకు వెళ్లిన అల్లు అర్జున్ వైసీపీ నేత శిల్పా రవికి మద్దతు పలకడం పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆగ్రహం తెప్పించింది. సొంత ఫ్యామిలీకి చెందిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీకి కాకుండా ప్రత్యర్థులకు ప్రచారం చేయడమేంటని అల్లు అర్జున్‌పై పలువురు కక్ష కట్టారు. ఈ క్రమంలోనే పుష్ప 2 సినిమాపై కావాల్సినంత నెగిటివ్ ప్రచారం చేయాలని చూశారు. కానీ డిసెంబర్ 5వ తేదీన విడుదలైన పుష్ప 2 చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకెళ్తోంది. తొలిరోజే అత్యధిక గ్రాస్ వసూలు చేసిన సినిమాగా కూడా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే బన్నీకి వస్తున్న క్రేజ్ చూసి ఓర్వలేకనే ఇలా టీడీపీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అభిమానులు భావిస్తున్నారు.

## విరాళం దాతలకు సంవత్సరానికి

# మూడుసార్లు వీఐపీ బ్రేక్ దర్శనాలు

**తిరుమల, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు వీఐపీ బ్రేక్ (జనరల్) దర్శనాలను ఇవ్వాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. 2008లో టీటీడీ సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిపివేశారు. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతర దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అర్చనానంతర దర్శనానికి బదులుగా గరిష్టంగా 5గురు కుటుంబ సభ్యులకు సంవత్సరానికి 3 రోజులు వీఐపీ బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతి ఇవ్వాలని, రూ. 2,500 టారిఫ్‌లో సంవత్సరానికి 3 రోజులు వసతి , సంవత్సరానికి ఒకసారి 20 చిన్న లడ్డూలు ప్రసాదంగా అందించాలని నిర్ణయించింది. దాతల దర్శన సమయంలో సంవత్సరానికి ఒకసారి బహుమానంగా ఒక దుపట్టా, ఒక బ్లౌజ్, మొదటిసారి దర్శన సమయంలో 5 గ్రాముల బంగారు డాలర్, 50-గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నట్లు వెల్లడిరచింది. సంవత్సరానికి ఒకసారి పది మహాప్రసాదం ప్యాకెట్లు, విరాళం పాస్‌బుక్ జారీ చేసిన తేదీ నుంచి 25 సంవత్సరాల పాటు ఈ సేవలు అందుతాయని స్పష్టం చేసింది.

# కేరళ నర్సులపై కేసులు నమోదు

**కొచ్చి, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు అయ్యాయి. కువైట్‌కు చెందిన గల్ఫ్ బ్యాంక్ నుంచి కోట్ల రుణం తీసుకుని ఉడాయించారు. సుమారు 1400 మంది మలయాళీలు.. దాదాపు 700 కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. సాలరీ సర్టిఫికేట్లను గ్యారెంటీగా పెట్టి .. గల్ఫ్ బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేరళలో దర్యాప్తు మొదలైంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ బ్యాంక్‌కు చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ కేరళను విజిట్ చేశారు. లా అండ్ ఆర్డర్ ఏడీజీపీకి ఆయన ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇప్పటికే 10 కేసులు నమోదు చేశారు. ఎర్నాకుళం, కొట్టాయం జిల్లాల్లో ఆ కేసులు నమోదు అయ్యాయి. ఒక్కొక్క నర్సు సుమారు 50 లక్షల నుంచి 2 కోట్ల వరకు రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ బ్యాంక్ కువైట్ షేర్‌హోల్డింగ్ కంపెనీ లో మోసం జరిగినట్లు గుర్తించారు. నిందితుల్లో ఎక్కువ శాతం మంది నర్సులే ఉన్నట్లు తేలింది. డిఫాల్టర్ల వివరాలను పోలీసులకు బ్యాంకు వెల్లడిరచింది. ఆ వివరాల ఆధారంగా కేసులను రిజిస్టర్ చేస్తున్నారు. మూడు నెలల క్రితం బ్యాంకులో ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించారు. తొలుత చిన్న రుణాలను తీసుకుని.. వాటిని సకాలంలో చెల్లించేవారు. దీంతో బ్యాంకు నమ్మకాన్ని గెలుచుకునేవారు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో ఈ ఫ్రాడ్ జరిగింది. ఆ తర్వాత భారీ మొత్తంలో లోన్ తీసుకుని .. విదేశాలకు లేదా స్వంత దేశాలకు వెళ్లిపోతున్నట్లు బ్యాంక్ ఆరోపించింది. రుణం తీసుకున్న వారి లోకల్ అడ్రెస్సులు బ్యాంక్ వద్ద ఉన్నాయి. ఆ వివరాలను పోలీసులకు అందజేశారు. చాలా ప్లాన్ ప్రకారం ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించిన బ్యాంకు అధికారులు.. ఈ కేసులో దర్యాప్తు కోసం కేరళ పోలీసుల్ని ఆశ్రయించారు.

# మానసిక పాఠశాలకు ఆర్థిక సహాయం అందజేత

- మానవత్వం చాటుకున్న మడిపల్లి వాసి



**జమ్మికుంట, డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం లోని మడిపల్లి గ్రామానికి చెందిన రామిడి సంజీవరెడ్డి సంధ్య ఏకైక కుమారుడు రామిడి రమణారెడ్డి 17 సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా 20 వేల రూపాయలను ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చిరాములకు శనివారము అందజేశారు. స్థానిక సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు .వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలందరికీ భోజనం ఏర్పాటు చేశారు. గతంలో కూడా ఆశ్రమాన్ని సందర్శించి ఎన్నో రకాల సహాయ సహకారాలు అందించారు .ఇంకా ముందు ముందు కూడా దివ్యాంగ పిల్లలందరికీ తప్పనిసరిగా నా సహకారం అందిస్తానని రామిడి సంజీవ్ తెలిపారు. రామిడి సంజీవ్, వారి కుటుంబ సభ్యులందరికీ పేరెంట్స్ కమిటీ తరఫున పాఠశాల ప్రిన్సిపల్ సూత్రపు బుచ్చి రాములు కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమికి సారథ్యం వహిస్తా



- ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధం
- భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా..
- ఛానల్ ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు
- మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల మిశ్రమస్పందన

**కోల్‌కత్తా, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు.కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయక పోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది. బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి. కూటమి బాధ్యతలు మమతకు అప్పగించాలనే విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించాయి. బంగాల్‌లో బీజేపీని ఆమె ఒంటరిగా, ఎంతో సమర్థంగా నిలువరిస్తున్నారని ఎస్?పీ నేతలు ప్రశంసించారు. కూటమిలో మమతాబెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించనున్నట్లు రౌత్ తెలిపారు. బంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టకుండా చేయటంలో మమత బెనర్జీ విజయవంతం అయ్యారని ఆ పార్టీకి చెందిన నాయకురాలు ప్రియాంక చతుర్వేది ప్రశంసించారు. బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ కూటమికి నేతృత్వం వహించేందుకు సరైన నాయకుడవుతారని ఆర్?జేడీ అభిప్రాయపడిరది. హరియాణా, మహారాష్ట్ర ఫలితాలపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఇండియా కూటమి సారథ్యం వహిస్తున్న ఆ పార్టీ మిత్రపక్షాలకు సరైన ప్రాతినిథ్యం ఇవ్వలేదని దుయ్యబట్టారు.

# పాఠశాలల నుంచే డ్రగ్స్ వ్యతిరేక పోరాటం

- ఈగిల్ వ్యవస్థతో గంజాయి నిర్మూలన
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- టీచర్, పేరెంట్స్ మీటింగ్‌లో సీఎం హెచ్చరిక





**బాపట్ల,డిసెంబర్7 (నినాదం న్యూస్) :** డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రక్కసిని కర్కశంగా అణచివేస్తామన్నారు. ఈగల్ వ్యవస్థపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈగల్ వ్యవస్థను తీసుకువచ్చి గంజాయి వినియోగాన్ని పూర్తిగా నివారిస్తామని తెలిపారు. బాపట్ల మున్సిపల్ పాఠశాలలో శనివారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరిగింది. బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ విరీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాయమాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చారన్నారు. టెక్నాలజీతో మంచితో పాటు చెడు ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. 24 గంటలపాటు ఫోన్ చూడటం వ్యసనం.. అదొక బలహీనత అని చెప్పారు. టీచర్లు, తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు. ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు. ఆ వ్యసనం సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి కూరగాయల్లా ఇంటి దగ్గరే పండిరచే స్థాయికి వచ్చారని సీఎం చంద్రబాబు చెప్పారు. బాపట్ల సభలో చంద్రబాబు కొద్దిసేపు మౌనం పాటించారు. దీని వెనుక గొప్ప సంస్కారం ఉంది. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుగుతుంది. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ విద్యార్థి ప్రసంగించాడు.. ఆ విద్యార్థితో సీఎం మాట్లాడటం ప్రారంభించారు. ఇంతలో మసీదులో నుంచి నమాజ్ ప్రారంభమైంది. వెంటనే సీఎం చంద్రబాబు మౌనం పాటించారు.. అందరూ నిశ్శబ్దంగా ఉండాలని సూచించారు. నమాజ్ ముగిసిన వెంటనే.. మళ్లీ సీఎం చంద్రబాబు ప్రసంగం ప్రారంభమైంది.

# వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలి

- రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ



**అమరావతి, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ విమర్శలు గుప్పించారు. విజయసాయి చీప్ ట్వీట్స్ పెట్టడం సరికాదని ఆమె విమర్శించారు. సీపోర్టు అక్రమాలు, రేషన్ మాఫియాను తప్పుదారి పట్టించడం కోసమే ఆయన ట్వీట్స్ చేస్తున్నారని అన్నారు. ఇలాగే ఉంటే వచ్చేసరి వైసీపీకి 11 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన వాసిరెడ్డి పద్మ.. శనివారం ఉదయం విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. విజయసాయి సలహాతోనే వైసీపీ ఓటమి పాలైందని ఆరోపించారు. వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలని సూచించారు. ఇటీవల వాసిరెడ్డి పద్మ వైసీపీని వీడారు. ఆ సమయంలో వైసీపీ చీఫ్ వైఎస్ జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కష్టపడిన వారికోసం జగన్ ఇప్పుడు గుడ్‌బుక్, ప్రమోషన్లు అని అంటున్నారని వాసిరెడ్డి పద్మ చెప్పారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది గుడ్‌బుక్ కాదు.. గుండె బుక్ అని స్పష్టం చేశారు. వారికి ప్రమోషన్లు అనే పదం వాడటానికి రాజకీయ పార్టీ వ్యాపార కంపెనీ కాదు అని అన్నారు. ప్రాణాలు పెట్టిన కార్యకర్తలు అవసరం లేదనుకునే జగన్.. గుడ్‌బుక్ పేరుతో మరోసారి మోసంచేయడానికి సిద్ధపడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు పార్టీని నడిపించడంలో బాధ్యత లేదని.. పరిపాలన చేయడంలో బాధ్యత లేదని.. సమాజం పట్ల అంతకన్నా బాధ్యత లేదని వాసిరెడ్డి పద్మ విమర్శించారు. అప్రజాస్వామిక పద్ధతులు, నియంతృత్వ ధోరణులు ఉన్న నాయకుడిని ప్రజలు మెచ్చుకోరని గత ఎన్నికల తీర్పు స్పష్టంచేసిందని అన్నారు. వ్యక్తిగతంగా విధానాల పరంగా అనేక సందర్భాల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ ఒక నిబద్ధత కలిగిన నాయకురాలిగా పార్టీలో పనిచేశానని వాసిరెడ్డి పద్మ తెలిపారు. ప్రజా తీర్పు తర్వాత అనేక విషయాలు సమీక్షించుకుని అంతర్మథనం చెంది వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.

# రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ సంతోషకరం

- సోలార్ విద్యుత్ ఒప్పందాల ముడుపులపై విచారణ ఎక్కడ? : వైఎస్ షర్మిల

**అమరావతి, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హర్షం వ్యక్తం చేశారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా ? మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా? మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారు అని కూటమి ప్రభుత్వ నాయకులను వైఎస్ షర్మిల నిలదీశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా.. సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని అన్నారని.. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. గుజరాత్ లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారని అన్నారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిరదని చెప్పారన్నారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారని వ్యాఖ్యానించారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేయించారని గుర్తుచేశారు. అధికారంలో వచ్చాక నిజాలు నిగ్గు తేలుస్తాం అని.. గొప్ప గొప్ప మాటలు చెప్పారని.. మరి ఇప్పుడేమైంది చంద్రబాబు అని నిలదీశారు.



# అల్ఫోర్స్‌లో రెండో రోజు ఘనంగా చండీ హోమం



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం న్యూస్) :** విశ్వ శ్రేయస్సై ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో చండీమాత ఆశీర్వాదంతో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో రెండవ రోజు అమ్మవారి యొక్క పారాయణ కార్యక్రమం చాలా వైభవంగా రిత్వికుల వేద గోష మధ్య శోభయమానంగా, దేదీప్యమానంగా జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించడం జరిగిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహింపబడుతున్నటువంటి శ్రీ శతచండీ మహాయాగం పురస్కరించుకొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సృష్టికి కారణమైన చండీమాతను పూజించడం పూర్వజన్మ సుకృతమని మరియు అమ్మవారిని ఆరాధించిన వారికి తప్పనిసరిగా విశేషమైనటువంటి ఫలాలు సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా తెలపబడుతుందని చెప్పారు. అమ్మవారిని కేవలం మనదేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో వివిధ నామాలతో వివిధ రూపాలలో అమ్మవారిని కొలుస్తూ అష్టైశ్వర్యాలను పొందుతున్నారని చెప్పారు.ప్రత్యేకంగా మన దేశంలో అమ్మవారిని శక్తి స్వరూపిణిగా కలుస్తూ వారికున్నటువంటి బాధను తొలగించే విధంగా పారాయణాలు నిర్వహిస్తూ బాధల నుండి విముక్తి పొందుతున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.ఈ క్రమంలో అమ్మవారి యొక్క శక్తితో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఒక గొప్ప సాంప్రదాయాన్ని పాటిస్తూ అమ్మవారి నామాలను కొలుస్తూ కార్యక్రమాన్ని చాలా వైభవంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ క్రమంలో శ్రీ శతచండి యాగంలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలను చాలా వైభవోపేతంగా అమ్మవారు కృపాకటాక్షంలో సిద్ధించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. గోపూజతో ప్రారంభమై గురువందన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి పారాయణం మరియు చండీమాత హవనం చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు మరియు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి యొక్క తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.అమ్మవారి విశేష కార్యక్రమాలను భాగంగా రేపు మధ్యాహ్నం 12 గంటలకు అపూర్వఘట్టమైనటువంటి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని చాలా వేడుకగా దేదీప్యమానంగా నిర్వహించడానికి అన్ని సన్నాహాలను పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ విశ్వంజీ విశ్వగురు విచ్చేయుచున్నారని అనంతరం వారి అనుగ్రహ భాషణం ఉంటుందని చెప్పారు.

# సీఎంను కలిసిన చక్రపాణి, దిల్ రాజు



**హైదరాబాద్, డిసెంబర్7 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తనను విసిగా నియమించినందుకు కృతజ్ఒతలు తెలిపారు. అలాగే సిఎం రేంవత్ కూడా చక్రపాణిని అభినందించారు. ఇకపోతే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి టీమ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన దిల్ రాజు తదితరులు కూడా సిఎం రేవంత్‌ను కలిశారు. తనను ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా నియిమించినందుకు దిల్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం దిల్‌రాజును అభినందించారు.

## రోడ్లపై కేజ్ వీల్స్ తో పట్టుబడితే వాహనాల సీజ్

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,డిసెంబర్ 07(నినాదం న్యూస్):.**
రోడ్లపై ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వరి నాట్లు వేసే సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాలను రోడ్ల పై కేజ్ వీల్స్ తో నడుపడం వల్ల రోడ్లు దెబ్బ తింతున్నాయని,రోడ్ల పై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి గమనిస్తే 1000 రూపాయల జరిమానా,రెండవసారి గమ నిస్తే వాహనం సీజ్ చేయడం జరుగు తుందని, కేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్ల పై నడుపవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అకాల వర్షాల కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,డిసెంబర్07(నినాదం న్యూస్):**
మూడు రోజుల పాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని,ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడ వాహనాల కొరత ఉండవద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు.అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న మనాలి ఠాకూర్

### -పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు మనాలి

**గోదావరిఖని డిసెంబర్ 07 (నినాదం న్యూస్):**



గోదావరిఖని జీఎం కాలనీ లోని వల్లిసమెత సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయ కుల ఆహ్వానం మేరకు, మక్కన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ హాజరు అయి , పట్టు వస్త్రాలు, తలం బ్రాలు అందజేసారు.రామగుండం లోని సబ్బండ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని , రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆ వల్లిసమెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి రూ.10 లక్ష లు అందజేత

**ధర్మారం డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :**



నంది మేడారం గ్రామ పంచా యతీ కార్మికునిగా పనిచేస్తూ చనిపోయిన ఎల్తూరి సత్తయ్యకు గ్రామపంచాయతీ తరఫున ఇన్సూరెన్స్ చేయగా మృతుని భార్య శంకరమ్మకు జిల్లా పంచా యతీ అధికారి వీరబుచ్చయ్య , డియల్ పివో వేణుగోపాల్ మరియు తాసిల్దార్ హరిప్రద్దీన్ మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ 10 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రమేష్ పోస్ట్ ఆఫీస్ డిపిఓ సునీత మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడిగే లింగయ్య, మాజీ సర్పంచ్ సామంతుల జానకి శంకర్ మాజీ ఉపసర్పంచ్ కట్ట రమేష్ మాజీ ఎంపిటిసి మిట్ట తిరుపతి కార్యదర్శి పోస్ట్ ఆఫీస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర కుల జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలి

### -రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టీ.కే. శ్రీనివాస్
### -బి సి బి నుండి బిసి ఏ గ్రూపులో కుమ్మరులను చేర్చాలి
### -మట్టితో తయారయ్యే పరిశ్రమలన్నీ కుమ్మరులకే లైసెన్సులు ఇవ్వాలి

**సుల్తానాబాద్, డిసెంబర్ 07 (నినాదం న్యూస్):**



కుమ్మర కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామా జికంగా వెనుకబడి కావున కుమ్మర కులకు జనా భా ప్రతిపాదికమ రిజర్వేషన్లు కల్పించాలని తెలం గాణ వెనుకబడిన తరగతుల డెడికేటేడ్ కమిషన్ భూసాని వెంకటేశ్వరరావు ఐఏఎస్ రిటైర్డ్ బృందా నికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం పక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టీ.కే. శ్రీనివాస్ శనివారం వినతి పత్రం ఇవ్వటంతో పాటు బహిరంగ విచారణలో కుమ్మ రుల పక్షాన సమస్యలను కమిటీ బృందానికి తెలి యజేశారు.కుమ్మర కుల జనాభా ప్రతిపాదికన రి జర్వేషన్ కల్పించాలని, బీసీ బీ నుండి బీసీ ఏ గ్రూ పులో కుమ్మరులను చేర్చాలని కోరారు.అలాగే మ ట్టితో తయారయ్యే పరిశ్రమలన్నీ కుమ్మరులకే అ నుమతులు లైసెన్సులు ఇవ్వాలని ప్రభుత్వ సబ్సి డీతో కుమ్మర కులస్తులను పరిశ్రమల కోసం ప్రోత్స హించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్రం లో ఉన్న 3500 మంది కుమ్మర వృత్తిపై శిక్షణ పొం ది ఉన్నారని వారికి అధునాతనమైన యంత్రాల ను పూర్తిస్థాయి సబ్సిడీతో అందజేయాలని కోర డం జరిగింది. అలాగే రాజస్థాన్ గుజరాత్ రాష్ట్రం లాలో కుమ్మర వృత్తి ఆధునికరించినందున అలాం టి యంత్రాలను తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రవే శపెట్టి కుమ్మర వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు కుమ్మరవృత్తిదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్స హించాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ బృందాన్ని కోరారు.

## దండి వారం మల్లన్న కేతమ్మలకు దండిగా పెళ్లి

**ధర్మారం డిసెంబర్ 7 (నినాదం న్యూస్) :**



మండల కేంద్రంలో పరకాల మల్లన్న కొత్త పై యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న గుడి వద్ద ఈరోజు దండి వారం కావడంతో మల్లికార్జున స్వామికి గొల్ల కేతమ్మకు మేడలమ్మకు కల్యాణోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఒగ్గు కళాకారులు పట్టు పరిచి దేవునికి పెద్ద పట్నం వేసి పెద్ద బోనంతో నైవేద్యం సమర్పిం చారు ఈ సందర్భంగా కళాకారులు చెప్పిన మల్లన్న దేవుని కథ ఎంతగానో భక్తులను ఆకట్టుకుంది అనంతరం గుడిలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆవుల రాజేశం కోశాధికారి దాగేటి శంకరయ్య శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు తుమ్మల కొమరయ్య కోశాధికారి నలిగేటి గట్టయ్య యాదవ సంఘం నాయకులు దాగేటి ఉదయ్ యాదవ్ ఆవుల నరసయ్య తుమ్మల రాజేశం పోతర్ల ఓదెలు ఇరవేణి శ్రీనివాస్ దాగేటి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలి

### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.అన్న ప్రసన్న కుమారి







**పెద్దపల్లి,డిసెంబర్ 07(నినాదం న్యూస్):**
క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి.లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి, అనంతరం నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు. తెమడ తో కూడిన దగ్గు,తెమడలో రక్తం పడడం,ఛాతిలో నొప్పి,జ్వరం, బరువు తగ్గడం,ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు,అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో,శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు. ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు,చిక్కుడు,కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,చైర్మన్, కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేంకటేశ్వర్ రావు,మరియు ఎక్స్ క్యూటివ్ మెంబర్,శ్రీ డి.వి.ఎస్ మూర్తి,డబ్లు.హెచ్.ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు మరియు అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా.కె.వి. సుధాకర్ రెడ్డి,డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ.లు డా.రవిసింగ్,డా.బి.శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ మరియు సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం.లు,ఆశాలు మరియు కె.జి.బి.వి.ఒకేషనల్ విద్యార్థులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే ను సన్మానించిన బీసీ నేత తాడూరి శ్రీమాన్
- ఏడాదిలోనే 1000 కోట్లు మంజూరు చేయించడం హర్షదాయకం



**పెద్దపల్లి,డిసెంబర్ 07(నినాదం న్యూస్):** విజ్జన్నా అని పిలిస్తే చిరునవ్వుతో ఆప్యాయతతో దగ్గరకు వచ్చి నవ్వుతూ పలకరించే ఎమ్మెల్యే విజ్జన్నా అని కొనియాడారు.అదే స్ఫూర్తితో ఏడాది కాలంలోనే పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారు.పెద్దపల్లి అభివృద్ధి కోసం చరిత్ర సృష్టించి ప్రజాభిమానం చూరగొన్న ఎమ్మెల్యే విజయ రామ ణావును శనివారం పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి పుష్పకలతో పాటు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ సన్మానించారు. సంవత్సర కాలంలోనే రూ,1000 కోట్ల రూపాయల నిధులతో వివిధ రంగాలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేసుకోవడం విజయ రామణా రావు లాంటి పరిణితి గల రాజకీయ నాయకులకు సాధ్యమవుతుందని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో గుర్తు చేశారు. అభివృద్ధితోపాటు పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసినప్పుడు ఎమ్మెల్యేగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారన్నారు.కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటూ రాజకీయంగా వారందరికీ న్యాయం చేయాలని వారు ఎమ్మెల్యే కు సూచించినట్లు తెలిపారు .నియోజకవర్గంలో 60 శాతం జనాభా బీసీలుగా ఉన్నారని వారి జనాభా ప్రకారం అభివృద్ధి సంక్షేమ రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు శ్రీమాన్ పుష్పకళ తెలిపారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు



**మంథని టౌన్ డిసెంబర్ 07 (నినాదం న్యూస్):**
మంథని మండలకేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచదివ్యాంగుల వారోత్సవాలలో భాగంగా ఐఇఆర్పిలు శ్రీనివాస్ , సౌజన్య ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు మరియు పోషకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి దాసరిలక్ష్మిహాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఎస్కార్ట్ మరియు ట్రాన్స్పోర్ట్అలవెన్స్ లు,వినికిడి యంత్రాలు ట్రై సైకిల్ మరియు శారీరిక వైకల్యం గలదివ్యాంగులకు శస్త్ర చికిత్సలు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అందించ బడతాయన్నారు. కావున దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు వాటిపై అవగాహన కలిగి ఉండాలనిసూచించారు . అనంతరం దివ్యాంగులకు మరియు పోషకులకు భోజన సదుపాయంకల్పించారు. అలాగే ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లు శ్రీ లక్ష్మీ , శ్రీలత,మరియు సీఆర్పీలు మల్లన్న ,సుప్రజ, స్వప్న ,రాధిక , స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సురేష్ , విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం

### -సొంతఇంటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని డిసెంబర్ 07 (నినాదం న్యూస్):**
రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని నిరు పేద కుటుంబాలకు లక్కీడ్రా నిర్వహించి పారదర్శకంగా డబుల్ బెడ్రూం లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో ఎక్కడ రాజీ పడకుండా పనిచేస్తున్న ప్రభుత్వం మన ఇందిరమ్మ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీ లను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగ శనివారం రోజు రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని ప్రాంతంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం కోసం , వారి సొంత ఇంటి కళ నెరవేర్చడం కోసం, అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ లను చాలా పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే అన్నారు .అలాగే పాలకుర్తి రైతుల కోసం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు.రామగుండం నియోజకవర్గం లో ఎన్. టి. పి. ల నిర్మాణాలకు 100 కోట్లు, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్ల నిర్మాణానికి 100 కోట్లు, డి ఎం ఎస్ టి నిధుల ద్వారా 20 కోట్లు ఈజీఎస్ ద్వారా నాలుగు కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించం.పదివేల కోట్లతో జెన్ కో విద్యుత్ ప్లాంటును నిర్మించా తలపెట్టమన్నారు.అంతర్గం పాలకుర్తి మండలంలో ఉన్న గ్రామాలలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల కోసం 15 కోట్లు మంజూరు అయ్యాయాన్ని తెలిపారు.రామగుండం మెడికల్ కళాశాలకు 140 కోట్లు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 360 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 07(నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాల లో పోలీస్ కళాబృందం నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షిటీమ్స్,గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. సి. ఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగినా వెంటనే తెలుస్తోందని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ మూడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్నా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. రాజేంద్రప్రసాద్,ఎస్.ఐ. రమేష్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచెందేర్,రోహిత్, చంద్రశేఖర్,రజిత, సంఘవి , విద్యార్థులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ









### -చినుకు పడితే చాలు రోడ్లపైకి మురుగు నీరు
### -రోగాల బారిన పడుతున్న స్థానిక ప్రజలు
### -చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

**సుల్తానాబాద్, డిసెంబర్ 07 (నినాదం న్యూస్):**
డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో చినుకు పడితే చాలు మురుగునీరు రహదారుల పైకి చేరి మురికికూపాలను తలపిస్తున్నాయి.సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మున్సిపాలిటీలోని పలు వార్డులలో వర్షం పడితే చాలు డ్రైనేజీలు ఉప్పొంగి మురుగు నీరు రహదారులపై ప్రవహిస్తూ,కంపు కొడుతుంద ని ప్రజలు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం ముందే మురుగునీరు ప్రవహిస్తుంటే, ప్రజలు కూడా ఎవరి కి చెప్పుకోలేక మురుగు మధ్యనే సాహసం చేస్తు న్నారు.కొత్తగా రోడ్ల విస్తరణ లో భాగంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆ ప్రాంత మంతా కంపు కొ డుతుంది.ఇండ్ల నుండి వచ్చే మురుగునీరు రోడ్లపై పారుతుండడం తో కాలనీ దుర్వాసన వెదజల్లు తుంది. దాంతో కంపు భరించలేక ప్రజలు ఇండ్ల తలుపులు కూడా తీయలేకపోతున్నారు. దోమల బెడద పెరుగుతుందని,మురుగునీరు రోడ్లపై పారు తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని ప్రజలు అంటున్నారు. సుల్తానాబాద్ మున్సిపాలి టీ సుందరంగా తీర్చిదిద్దుతామని చెబుతున్న నా యకుల మాటలు ప్రచారానికే పరిమితమైతున్నా యని, క్షేత్ర స్థాయిలో అమలుచేయడంలేదని ఆరో పణలు వినిపిస్తున్నాయి.స్థానిక కౌన్సిలర్లకు, ము న్సిపల్ అధికారులకు ఈ సమస్యలు కనబడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా మున్సి పల్ అధికారులు స్పందించి మురుగునీరు రహ దారులపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాల ని ప్రజలు కోరుతున్నారు.

# రాజీ మార్గం అలవాటు చేయాలే...

- లోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి వివిధ కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు అన్నారు. పోలీసు అధికారులతో శనివారం ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాజీ మార్గమే రాజమార్గమని ప్రజల్లో అవగాహన పెంచాలని, దీంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే జాతీయ లోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ , పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రాచీన హస్త కళలు కాపాడుకోవాలి

**మిమి క్రాఫ్ట్స్ సందర్శించిన ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు**



**చౌటుప్పల్ డిసెంబర్ 7(నినాదం న్యూస్ )** చేనేత హస్త కళలను అధ్యయనం చేయడానికి హైదరాబాదులోని అర్నిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు చౌటుప్పల్ మండలం కొయ్యల గూడెం మల్కాపురంలోని టెక్స్టైల్ పార్క్‌లను శనివారం సందర్శించారు. కొయ్యలగూడెంలో ప్రకృతి రంగులతో వస్త్రాలను తయారు చేసే విధానాన్ని దుద్యాల శంకర్ వారికి వివరించారు. ప్రకృతి నుంచి రంగులను సేకరించే పద్ధతిని, వాటితో పర్యావరణహితంగా వస్త్రాలకు రంగులను అద్దే విధానాన్ని విద్యార్థులు అధ్యయనం చేశారు. మల్కాపురం టెక్స్టైల్ పార్కులోని "మిమీ క్రాఫ్ట్స్"హస్త కళల కేంద్రాన్ని విద్యార్థుల బృందం సందర్శించింది. ప్రాచీన హస్తకళలైన బాతిక్, స్క్రీన్, బ్లాక్, టై అండ్ డై పద్ధతుల్లో వస్త్రాలపై డిజైన్లు వేయడాన్ని వారికి ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే. కృష్ణమూర్తి వివరించారు. ప్రాచీన హస్తకళలను కాపాడి ముందు తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ యూనిట్‌ను ప్రారంభించినట్టు వివరించారు. సందర్భనలో ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ఫ్యాకల్టీలు ఎం.సరిత, జె.రచిత, జి.రక్షిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని లూటీ చేసి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు

- కలిసికట్టుగా ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం
- బిఆర్ఎస్, బిజెపి పార్టీల అరాచకాలను ఖండిస్తూ అసత్య ప్రచారాలను తిప్పికొడదాం
- కేంద్రమంత్రి బండి సంజయ్‌పై, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఫైర్



**కరీంనగర్, డిసెంబర్ 7(నినాదం న్యూస్):** గడచిన ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక కుళ్లు కుతంత్రాలతో చేస్తున్నటువంటి అబద్ధాల ప్రచారాలను ఖండించాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని డిసిసి కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలన విజయసంకల్ప సభ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సభను ఉద్దేశించి మాట్లాడిన నరేందర్ రెడ్డి డిఆర్ఎస్ బిజెపి నాయకులపై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి కార్పొరేటర్లు గతంలో కాంగ్రెస్ వారేనని మీకు ఉన్నటువంటి అనుభవాన్ని పార్టీ ఆయా డివిజన్లో బలోపేతం దిశగా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా ఉన్న గంగుల కమలాకర్ రూపాయి పనికి 100 రూపాయలు ప్రభుత్వ ధనాన్ని లూటీ చేసిన ఘనుడే ఈరోజు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నాడని మున్సిపల్‌కార్పొరేషన్ సొమ్మును పందికొక్కుల మెక్కి కూర్చున్న చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చూడలేకపోతున్నాయని ఓర్వలేకపోతున్నాయని దుయ్యబట్టారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జ్, డైనమిక్ లైటింగ్ సిస్టం ఈరోజు కళా విహీనంగా మారడానికి కాంగ్రెస్ పార్టీ కారణం కాదని, గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్నప్పుడు, అశాస్త్రీయంగా, నాసిరకంగా జరిగిన పనులే బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పాపాలకు నిదర్శనమన్నారు. ఇందిరా చౌక్ సుందరీకరణ నిర్మాణాల్లో ఇష్టానుసారంగా అంచనాలు పెంచేసి కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని గుమ్మి కింద పందికొక్కుల మెక్కిన చరిత్ర బిఆర్ ఎస్ పార్టీ నాయకులదన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని చెప్పారు. అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం పని చేద్దామని, మన లక్ష్యం ఒకటేనని టిఆర్ఎస్ పార్టీ గత 9సంవత్సరాలలో చేసిన అవినీతి భాగోతాలను ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ఎంపీగా ఉన్న బండి సంజయ్ గడచిన ఐదు సంవత్సరాలలో ఒక్క రూపాయి నిధులు తేకపోగా, ఇప్పుడు ఏడాది కాలంగా మంత్రిగా ఉండి కూడా కరీంనగర్ జిల్లాకు ఏం నిధులు తీసుకొచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎంపీగా ఉన్నప్పుడు నిధులు తీసుకురావడం సాధ్యం కానీ బండి సంజయ్ కి, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కూడా సాధ్యం కాదా అని ప్రశ్నించారు. లేకుంటే దేశానికి ప్రధానమం త్రి అయ్యాక తీసుకువస్తావని అనుకుంటున్నావా అని ఎద్దేవా చేశారు. కరీంనగర్ జిల్లాకురూపాయి నిధులు తీసుకురానిఎంపీగా ఘనత దక్కించుకున్న బండి సం జయ్, కాంగ్రెస్ పార్టీ మీద చార్జిషీట్ పేరుతో రావడం సిగ్గుచేటన్నారు. గత ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉండి ఇప్పుడు కేంద్రమం త్రిగా ఉండి కరీంనగర్ అభివృద్ధికి గుండు సున్నా పెట్టిన బండి సంజయ్ పై ఎలాంటి చార్జిషీటు వేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. మనమంతా కలిసికట్టుగా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు ఖండిస్తూ, ప్రజలను ప్రజా ప్రభు త్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు.

# లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- ప్రతిభను వెలికితీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు
- పాలకులుగా కాదు సేవకులుగా పనిచేస్తున్నం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, డీఈఓ రాజేందర్‌తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయక శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు పట్టుదలతో, ఇష్టంగా చదవాలని, ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. శాస్త్రీయ దృక్పథమే సమాజాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకుపోగలదని అయిన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సాధించలేనిది ఏదీ లేదని, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాల ఉన్నతమైనదని అన్నారు. రానున్న వారం రోజుల్లో వసతి గృహాల్లోని దాదాపు 10 వేల మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ, అలాగే వేడినీళ్ల సౌకర్యం అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. వసతి గృహాలు ప్రయివేటు భవనాల్లో నిర్వహించడం వల్ల అక్కడక్కడ కొన్ని సమస్యలు వస్తున్నాయని రానున్న రోజుల్లో ప్రభుత్వ భవనాల్లోకి మార్చనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కాలంలో పాలకులుగా కాకుండా ప్రజలకు సేవకులుగా జవాబుదారి తనంగా పని చేశామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు పేద విద్యార్థులను కొంతమందిని దత్తత తీసుకుని ఉచితంగా విద్యను అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాను శాస్త్రీయ మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు. ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు, క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించి ప్రయోగాలు చేసే దిశగా సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సైన్స్ ఫేర్ లో విద్యార్థులు దేశానికి ఉపయోగపడే ఇన్నోవేషన్లు తయారు చేయాలని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు నిర్వహణ వల్ల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ఇన్నోవేషన్ అంశాలు ప్రజలకు ఉపయోగపడేలా వినియోగిస్తామని తెలిపారు.

విద్యార్థులు భవిష్యత్తులో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్సు రంగాలలో రాణించాలని సూచించారు. ఇక్కడ గెలుపొందిన విజేతలను రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో 57 ఇన్స్పైర్ ఎగ్జిబిషన్లు, 300 లకు పైగా సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. 8 నుండి 10 తరగతి విద్యార్థులకు సీనియర్ విభాగంలోను, 6,7 తరగతుల విద్యార్థులకు జూనియర్ విభాగంలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను వీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, కౌన్సిలర్లు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రారంభోత్సవంలో

## టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు



**మల్లాపూర్, డిసెంబర్ 7 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండల కేంద్రం లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను కాంగ్రెస్ నాయకులతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జరిగిన యువ వికాస నిరుద్యోగ సభలో 9వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తక్కువ కాలంలో ఎక్కువ ఉద్యోగ ఉపాధి అవకాశాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది అని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లను ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వం పది ఏళ్ల నుండి చేయని రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే చేసిందని ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రజలు ప్రభుత్వానికి సానుకూలంగా ఉన్నారు అని అన్నారు. మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్న రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు పని చేస్తారు అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిషన్ సేల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, రాష్ట్ర రాష్ట్ర ఫిషర్మెన్ జనరల్ సెక్రటరీ రుత్త నారాయణ, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సినిమా నినాదం

# ఇంకెప్పుడు నటించొద్దు అన్నారు.? : రష్మిక

'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో అభినందనలు అందుకుంటున్న అందాల రష్మిక.. తన తాజా ఇంటర్వ్యూ ద్వారా ఆనందాన్ని వ్యక్తంచేస్తూ.. పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. "శ్రీవల్లి' లాంటి పాత్ర చేసినందుకు నన్నందరూ మంచి నటి అని మెచ్చుకుంటున్నారు. కానీ నా స్కూల్ టైమ్‌లో ఓసారి స్టేజ్ షో చేశా. అది ఎవరికీ నచ్చలేదు. కొందరైతే.. 'ఇంకెప్పుడూ నటించకు' అని ఉచిత సలహా కూడా పారేశారు' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక. ఇంకా చెబుతూ 'పదిమందిలో ఉన్నప్పుడు అక్కడ నన్నెవరూ నవ్వుతూ పలకరించకపోతే.. ఆ ప్రదేశంలో నేనుండలేను. అది నా బలహీనత. అంతేకాదు, కొన్ని రూమర్ల వల్ల కూడా కన్నీరు పెట్టుకున్న సందర్భాలున్నాయి. నా రెమ్యునరేషన్ గురించి ఏవేవో రాశారు. నిజానికి డబ్బు గురించి అస్సలు పట్టించుకోను. తొలి సినిమాకు తీసుకున్న పారితోషికం కేవలం రెండున్నర లక్షలు. నాకు క్యారెక్టర్ ముఖ్యం. అయితే.. డబ్బు తక్కువ ఇచ్చినా పర్లేదు కానీ.. ఫ్రీగా మాత్రం చేయకూడదనేది నా పాలసీ' అని చెప్పారు 'ఓ మంచి బయోపిక్‌లో నటించాలి. అలాగే.. 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్ర చేయాలి. ఈ రెండు కోరికలు ఎప్పుడు తీరతాయా అని ఎదురు చూస్తున్నా' అని తెలిపారు రష్మిక. ప్రస్తుతం రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, సికిందర్, ఛావా, థామ చిత్రాల్లో నటిస్తూ ఆమె బిజీబిజీగా ఉన్నది.

అమీర్‌ఖాన్ తనయుడితో

## సాయిపల్లవి ప్రేమకథ



దక్షిణాదిలో తిరుగులేని గుర్తింపును సంపాదించుకున్న అగ్ర కథానాయిక సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి పెడుతున్నది. 'రామాయణ' చిత్రం ద్వారా ఆమె హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నది. అమీర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సునీల్‌పాండే దర్శకుడు. ఈ చిత్రానికి 'ఏక్ దిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని అమీర్‌ఖాన్ స్వయంగా వెల్లడించారు. హృద్యమైన ప్రేమకథాంశమిదని, ఈ సినిమాతో సాయిపల్లవి ఉత్తరాది యువతకు చేరువవుతుందని చిత్రబృందం పేర్కొంది. ఇదిలావుండగా ఇటీవల విడుదలైన 'అమరన్' చిత్రంలో సాయిపల్లవి అద్భుతాభినయానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సినిమా బాలీవుడ్‌లో కూడా హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి హిందీ సినిమాల తాలూకు అప్‌డేట్స్‌పై అక్కడి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

హీరోయిన్‌ను పెళ్లాడిన

## కలర్‌ఫొటో డైరెక్టర్



కలర్ ఫొటో సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రాజ్, నటి చాందినీ రావు మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు. తిరుమలలో వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో సుహాస్ దంపతులతోపాటు నటుడు వైవా హర్ష తదితరులు హాజరై సందడి చేశారు. సందీప్ పెళ్లికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఛాయి బిస్కెట్‌లో షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ మొదలుపెట్టిన ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ డెబ్యూ సినిమాగా కలర్ ఫొటో ఓటీటీలో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. నటి చాందీని రావు విషయానికి వస్తే.. కలర్‌ఫొటో, రణస్థలి, హెడ్ అండ్ టేల్స్‌తోపాటు పలు వెబ్ సిరీస్‌లలో నటించించింది. చాందిని రావు ప్రొడక్షన్ హౌస్‌ను కూడా మెయింటైన్ చేస్తుంది. సందీప్ రాజ్ ప్రస్తుతం రోషన్ కనకాలతో సినిమా ప్రకటించాడని తెలిసిందే. ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ షురూ కానున్న ఈ చిత్రం 2025లో విడుదల కానుంది.

# పుష్ప.2కు అండగా నిలిచిన జాన్వీకపూర్



అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమాకు హాలీవుడ్ చిత్రం ఇంటర్‌స్టెల్లార్ సినిమాకు సంబంధించి ఉత్తరాదిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇంటర్‌స్టె ల్లార్. 2014లో విడుదలైన ఈ చిత్రం హాలీవుడ్‌లోనే కాకుండా ఇండియాలోను మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమా 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్ ప్లాన్ చేశారు. ఈ సినిమాను ఐమాక్స్ వెర్షన్ మాత్రమే రిలీజ్ చేయనుండగా.. ఇండి యాలో కాకుండా వరల్డ్ వైడ్‌గా విడుదల చేస్తుంది చిత్రబృందం. దీనికి ముఖ్య కారణం ఇండియాన్ ఐమాక్స్‌ల్లో 'పుష్ప 2' ఉండటం. దీంతో ఇండియన్స్‌కు అసలు సినిమాలు చూడడం రాదని.. సైన్స్ ఫిక్షన్ వదిలేసి మాస్ సినిమాలకు ఎంకరేజ్ చేస్తున్నారని కొందరూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్పందిస్తూ.. 'పుష్ప2' సినిమాకు మద్దతుగా నిలిచింది. జాన్వీ మాట్లాడుతూ.. 'పుష్ప 2' కూడా ఒక సినిమానే కదా.. ఇంటర్‌స్టెల్లార్ సినిమాతో ఈ సినిమాను పోలుస్తూ ఎందుకు తక్కువ చేస్తున్నారు. ఏహాలీవుడ్ సినిమాను మీరు సపోర్ట్ చేస్తున్నారో వాళ్లే ఇప్పుడు ఇండియన్ సినిమాల గురించి చర్చించుకుంటున్నారు.. ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ మనం మాత్రం మన సినిమాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది అంటూ జాన్వీ రాసుకొచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

## సాయిపల్లవితో నటించాలంటే ..



టాలీవుడ్ అగ్ర కథానాయికలలో సాయిపల్లవి ఒకరు. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమాలో నటిస్తుంది. దగ్గుబాటి హోస్ట్‌గా చేస్తున్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోలో రీసెంట్‌గా నాగ చైతన్య గెస్ట్‌గా వచ్చాడు. చైతూ మాట్లాడుతూ.. సాయిపల్లవితో నటించాలి అన్న.. నువ్వు సాయిపల్లవితో విరాట పర్వం సినిమా చేసి ఒక్క సాంగ్ కూడా పెట్టకుండా భలే తప్పించుకున్నావు. కానీ నాకు అలా లేదు తనతో చేసేటప్పుడు నేను బానే చేస్తున్నానా అని సందేహం వస్తుంది అంటూ నాగ చైతన్య చెప్పుకొచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## చిరంజీవి విశ్వంభరా ఆరోజైనా..?



చిరంజీవి 'విశ్వంభర' సినిమా కోసం మెగా అభిమానులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. నిజానికి ఈ సినిమా సంక్రాంతికి రావాల్సింది. కానీ 'గేమ్ చేంజర్' సంక్రాంతికి వస్తుండటంతో 'విశ్వంభర'ని వాయిదా వేయాల్సొచ్చింది. ఇటీవలే చిత్రీకరణ పూర్తిచేశారు. రిలీజ్ డేట్‌ని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయడానికి నిర్మాతలు వి.రామకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్‌రెడ్డిలు సన్నాహాలు చేస్తున్నారట. ఇదిలావుంటే.. అటు ఇటుగా అదేటైమ్‌లో ప్రభాస్ 'రాజా సాబ్' సినిమా కూడా విడుదలకు సిద్ధమవున్నది. ఏప్రిల్ రెండోవారంలో 'రాజా సాబ్' రిలీజ్ కానున్నట్లు గతంలోనే చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే.. ప్రభాస్ అనుబంధ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న 'విశ్వంభర'కు పోటీగా, ప్రభాస్ 'రాజా సాబ్' రావడం జరిగే పని కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏమవుతుందో చూడాలి. ఇదిలావుండగా ఇటీవలే చిరంజీవి కొత్త సినిమా ప్రకటన వెలువడిన విషయం తెలిసిందే. యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించనున్నారు. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741